UNIVERSAL
LIBRARY
OU_204419
UNIVERSAL
LIBRARY

బిల్వమంగళ

గిరీశచంద్రఘోషుగారి వంగనాటకమునకు తెలుగు

గ్రంథకర్త

శ్రీపాద కామేశ్వరరావు

—మొదటికూర్పు—

ప్రకాశకుడు

చెఱుకువాడ వేంకటరామయ్య

అభినవాంధ్రగ్రంథమాలాకార్యాలయము

రాజమండ్రి

All rights reserved

జనేవరి 1927

వెల

మేలుప్రతి 1-4-0

సాదా ,, 1-0-0

Printed by
A. LAKSHMANASWAMY NAIDU
at Saraswathi Power Press, Rajahmundry

పీఠిక

భక్తుల చరిత్రము నాటకరూపమున రచించడము ప్రస్తుతమున ఆచారముగానుంది. లీలాశుకుడను భాగవతోత్తముని కథ మనభాషలో "చింతామణి" అనుపేర నాటకముగా రచింపబడి అంతటా వ్యాపించినది. దీనికిమూలము వంగభాషలో కీర్తిశేషులూ నాటకకవిశేఖరులు నగు గిరీశ చంద్రఘోషుగారిచే కల్పింపబడినదని ఎరిగి దాని నాంధ్రీలోకమున కర్పిస్తూన్నాము.

ఇది గద్యపద్య గీతాత్మకము. ఇందలి పద్యభాగము మాత్రనియమము మాత్రమే కలిగి ఆంగ్లభాషయందలి Blank Verse కు పోలియున్నందున మేము దానిని తెలిగించుటలో కొత్తతోవ తొక్కినాము. మన నాటకరంగస్థలమున ఎల్లెడ ననుమోదింపబడిన ఇతరకవులపాటలు కొన్ని చేర్చినాము. ఇందుకు మమ్ము క్షమింతురుగాక!

కథ పరమపావనము, రచనావద్ధతి నూతనమవుటచేత ఈనుమము జనరంజకముగా నుంటుందని అపేక్షిస్తూన్నాము.

రాజమండ్రి
జనేవరి 1927

చెఱుకువాడ వేంకటరామయ్య
పరిష్కారకుడు.

—'కుశీలవగణము'—

పురుషులు.

బిల్వమంగళుడు	...	...	కథానాయకుడు
సాధువు	...	...	దొంగసన్యాసి
బిచ్చగాడు	...	...	
సోమగిరి	...	...	సన్యాసి
వర్తకుడు	...	...	
గోపాలబాలుడు	...	...	శ్రీకృష్ణుడు

స్త్రీలు

చింతామణి	...	...	వేశ్య
దాసి	...	...	చింతామణినౌకరు
అహల్య	.	...	వర్తకునిభార్య
పిచ్చిది	...	...	

మరా—గ్రంథకర్త అనుమతిలేక దీని నెవ్వరూ ఆడకూడదు.

మొదటి అంకము

—:o:—

—మొదటి రంగము—

(నడుతోవలో బిల్వమంగళుడు)

బిల్వ—కాసీ, కాసీ, కాసీ, ఇంత చెక్కా! ఒక్క ఋణ మాలస్య మయిందని నడుం రేయిదాకా తలుపు తీయనే లేదు. ఇందేదో ఉంది, రాత్రి నాకు కళ్ళు మూతపడనే లేదు. ఒక్క మాట్టైనా దానినోట రాలేదు. ఒత్తిగిలి ఆవల మోమ్మై హాయిగా నిద్రిపోయింది! ఇక దీని మొగము చూస్తే నా పేరు బిల్వమంగళుడు కాదు-చెప్పకుండా వచ్చినాను చేటు మానింది...నేటితో సరి. ఎప్పుడైనా కంటపడితే ఆ రెండు మాటలూ చెప్పి తీరవలెను. పరుషముగా వద్దు, సరళముగానే. వదలుతో దలచినప్పుడు వైర మెందుకు? "అమ్మాయీ, కుశలవనా? ముసలవనా? నీకా లాభము లేదు, నాకూ లగ్గులేదు, నేటితో సరి, ఇంతే"...విడిచి వచ్చినతరువాత మరి పోను.

(భిక్షుకుడు పాడుతూ వచ్చును.)

తోడిరాగము—(వెడలెను కోదండపాణి వరుస)

వలపనెడు తుపానులోన-చెలగు జీవమను నావ!
కలగు హృదిని కల్లోలము-కాంచ గాంచ మించెనయ్యో॥వల॥
ఏడ ప్రాణములు చేర్చునో-ఎవ్వ డెరుగు దైవమాయ!
నుడివడు పెనునుడిలోబడి-బడలిక మునుగ,
జడమురీతి జరుగుచుండు-జగమంతయు దిగులునొందు,
నడలులేక రాగలతిక-సందడించు చున్నదయ్యో ॥వల॥

బిల్వ—(ప్రాణాలు నిల్చునట్లు లేదు.

బిచ్చ—బాబూ, దిక్కుమాలిన పక్షిని-ధర్మం చేసుకోరా?

బిల్వ—పోపో-నాప్రాణాలు తీయకు...ఏమిటాపాటా? సందడిస్తున్నాదా?

బిచ్చ—ఆకలిచేత వేగులు బిగబట్టుతూన్నవి.

బిల్వ—ఆపాట నాకు చెప్పు, వ్రాసుకొంటాను.

బిచ్చ—ఒక్కచోట నుండిపో తే కడుపు నిండుతుందా బాబూ? నాలుగువీధులూ తిరిగితే కదా నాలుగ్గింజలు దొరుకుతాయి.

బిల్వ—ఒకపణ మాగు-నీకేమైనా యిస్తానులే.

బిచ్చ—అంతమాటే చాలు-నాకేమీ వద్దు బాబూ!

బిల్వ—అలాగుకాదు-పాట వ్రాసుకోనిస్తే నీకు రూపాయి యిస్తాను.

బిచ్చ—నిజమే? నా తోడే?

బిల్వ—ఇదిగో ఇంద. (ఇవ్వబోవును)

బిచ్చ—నన్ను పోలీసువాళ్ళ కప్పగించరు కదా?

బిల్వ—లేదులేదు, పాటచెప్పు.

బిచ్చ—దీసిని నేను దొంగిలించలేదు, కృషిచేసి నేర్చుకొన్నాను.

బిల్వ—సరే, చెప్పు.

బిచ్చ—(పాడును)

బిల్వ—పాడవద్దు మాటలు చెప్పు వ్రాసుకొంటాను.

బిచ్చ—వలపనెడి తుపానులోన...కల్లోలము.

బిల్వ—అబ్బో! వలపు మితిమీరిందే! అలలు లేస్తూ పడుతూన్నవి-తెరువాతి?

బిచ్చ—ఏడ ప్రాణములు చేర్చునో-ఎప్పుడెరుగు దైవ మాయ?

బిల్వ—ప్రేమ యెట్టి దనుకొన్నావు? నీవెరుగుదువా?

బిచ్చ—(స్వ) ఈతనికి పిచ్చిపట్టింది కాబోలు?

బిల్వ—నీవు చెప్పలేవా? మెడ కురిపోసెదను సుమా! మాటాడవేమి? పాట చెప్పు...కానీ...

బిచ్చ—నుడివడు పెనునుడిలోబడి...

బిల్వ—ఊండుండు .. నుడిగుండమా? మానపండుగ నాటిదా?...

బిచ్చ—(పాట ముగించి) పాట సరి, బాబూ! ఇప్పించరా?

బిల్వ—ఆగాను! నేను చూడనీ సరిగాఉందో లేదో.

బిచ్చ—చిత్తము.

బిల్వ—సందడిస్తున్నదా?

బిచ్చ—బాబూ! రూపాయి యిప్పించరా?

బిల్వ—ఈపాట బాగులేదు.

బిచ్చ—ఏం బాబూ! ఆలా సెలవిస్తారు?

బిల్వ—ఓరీ, నీ వెప్పుడైనా వలపులలో పడినావా?

బిచ్చ—అదేమో నాకు తెలియదు గాని, ఒకసారి జెయిల్లో పడ్డాను-నా ప్రారబ్ధ మది-అప్పటినుండీ కళ్లూ గంజాయి రోజూ తాగిడి మాన్పేశాను. ఎప్పుడేనా దొరుకుతే పుచ్చుకొంటాను, లేకుంటే లేదు.

బిల్వ—నేను చెప్పినపని చేస్తావా?

బిచ్చ—బిచ్చ మెత్తుకోవాలి, పోతా సిప్పించండి.

బిల్వ—ఇస్తాను కాని, నేను చెప్పినట్లు చేస్తే ఇంకొక రూపాయి యిస్తాను...(స్వ) నీకి మూలాన దానిగుట్టు తెలుసుకోవలెను. దాని మనసులో ఆందోళనము పుట్టించవలెను... "అతడు నమ్మునని యిసుమంతైనా పొబోలు ఆయాశ నున్న నుమా!" అని కిబురింపుతాను...ఓరీ, ఇటు విను-ఆయింటికి వెళ్ళుచింతామణి అని ఒక ఆడ దగుపడు తుండి. అదేమి చేస్తున్నాదో నాకు గానిస్తే "అతడు

వస్తాడని అనుకొంటున్నావు కాబోలు, ఇక రాడుసుమా" అని చెప్పిరా.

బిచ్చ—అలాగే-ఏ యిల్లు?

బిల్వ—అదిగో పెద్దయిల్లు, కనబడుతూన్నదా? అది సళాకులా గుంటుంది...ఏలాగున్న నేమి? నాకు నచ్చింది... ఈపాట వినిపించు.

బిచ్చ—ఏ మనవలెను? ఆతడు వస్తాడనా?

బిల్వ—కాదుకాదు. అత డిక రాడని ..

బిచ్చ—తెలిసింది. నే నెరుగుదును-ఎక్కి యుపాధ్యాయు కోపమువచ్చినప్పుడెల్లా ఇట్లే కబుర్లు చెప్పేవాడు.

బిల్వ—నే నీమర్రిచెట్టుక్రింద ఉంటాను. అన్ని విషయములు నవిస్తరముగా తెలుసుకొనిరా, ఎక్కడ-ఉన్నాడో, ఏమి చేస్తూన్నదో చూచిరా. ఎగ్రత్త - పాటమాత్రము వాసియివ్వకు.

బిచ్చ—అబ్బో! అలాగు చేస్తాగా! నీ వెరుగుదువుగ.

బిల్వ—అదే చూడు-బిక్ష మిగవాసివెంట ఇక్ష ఆడది వస్తూన్నది, అది విడిచినచ్చిన యిల్లే. ఆ యింటిలోనికి అట్ట, నుండు దాని నడుగు, నాప్రసంగము వస్తే ఏమీ అనకు నీ నా చెట్టుక్రింద నుంటాను. (పోవును)

బిచ్చ—నాకు చేతకా దనుకొన్నారా? ఇష్టముంటే ఎట్టి కార్యమైనా చేయగలను. (తోవలో నిలుచుండును)

(సాధువు దాసియూ వత్తురు)

సాధు—ఇటు వినుఁ-ప్రేమానుబంధము పరిశీలించడ ములో నీవు మిన్నవు-నీహృదయ మెంత కోమలము! ప్రేమ అంటే సాధారణవిషయ మనుకొన్నావా? అది స్వర్గమంతా వ్యాపించి యున్నది, రాధాకృష్ణులు ప్రేయసులే సుమా!

దాసి—ప్రేమ ఎట్టిదో నాకు తెలియదు, నాకు నచ్చిన మగవాడు దొరకలేదు.

సాధు—నచ్చినవారని కొంద రుందురా? వెర్రిదానా, నీవు వాళ్ళ సట్లు కావించనలెను. పుసుపులు భృంగముల వంటి వారు, ఈవిషయ మతిరహస్యము సుమా...ప్రేమ బైట పడగూడదు. చూడు-రాధ మీనత్త, కృష్ణుడు మేన ల్లుడు; వినా, వారి రాసలీల ఎంత గుహ్యము!...నీ వేదో పనిమీద పోతూన్నట్లుంది . లేకుంటే ప్రేమనుగురించి ఇంకా పరిసంగించెదను. చెడుదారిలో పడ్డ నిన్ను మంచిదారిలోనికి తేవడమే నా ముఖ్యోద్దేశము.

దాసి—ఆలాగైతే నాయంత్ర మొకసారి దర్శన మిప్పించండి. నాకుకూడా మీ యుపదేశము వినా లనే వుంది. కడుపు జరుగక పోవడముచేతనే ఇట్లు నముచుకుం టున్నానను అమ్మా! వీడెవరు?

సాధు—ఎడీ?

దాసి—నా యజమానురాలి దగ్గరకి పోయేటట్లున్నా డు. ఆమె ప్రాపకునికి అమెకూ జగడము వచ్చి వీడు బైట

వెడలి నాడు.

సాధు—సరే-నేను సాయంకాలము వస్తాను-ఇంట నింకెవ్వరినీ ఉండనీయకు-తలుపు మూడుసార్లు మెల్లగా తట్టు తాను. ఊరు మంచిదికాదు, ఎవరి కంటనైనా మనము పడితే ప్రమాదము.

దాసి—ఆలాగే-మరచిపోక వస్తావు కదా? (అతడు పోవును)

(బిచ్చగాడు వస్తున్నాడు)

బిచ్చ—నేను మీయింటికే వస్తూన్నాను.

దాసి—నీ వెవడవు?

బిచ్చ—ఇప్పుడు చెప్పను-త్వరగా ఇంటికి పద.

దాసి—చావు-మునుండకొడకా! నీ మొగాన నిప్పు పెట్ట!

బిచ్చ—గాకే కాదు, నాపితాళ్లకిందదికే ఆలా అయింది. నేను నీవలలోపడను, ముందు నీవుపద, వెనుక నేనొంటాను.

దాసి—ఓరి నీయిల్లు కూలా! నీకు పిచ్చి పట్టిందా?

బిచ్చ—జాలము చేయకు, మాట చెప్పసలెను-ఆతడు చెట్టు క్రింద నున్నాడు.

దాసి—ఎవరు, మా అయ్యగారేనా? చెప్పు చెప్పు-ఎక్కడున్నారు?

బిచ్చ—ఊఁ! ఇక్కడ చెప్పితో పనికొన్నావా? ఇంటికి పద.

దాసి—ఓరి చచ్చినోడా! నాతో విగటమా?

బిచ్చ—కాదు-ఒకమాట చెప్పవలెను-ఇంటికి పద చెప్పుతాను.

దాసి—చెప్పవా? నూ అయ్యగారు నీకంట పడ్డాగా?

బిచ్చ—పడితే పడ్డారు, లేకుంటే లేదు-ఇంటికి పద. అక్కడ చూసుకుందాము. కనబడిన వాళ్లందరితో చెప్పు మందువా?

దాసి—(చింతామణినిచూచి) ఆతని వెదకాలనే కాబోలు-అదిగో-నా యజమానురాలు ఒకగడియ తాళలేకుంది. ఇల్లు వెడలి వచ్చింది-నేను మరచిపోయినా ననుకొన్నది కాబోలు.

బిచ్చ—అదే కాబోలు చింతామణి! ఇది తనయజమానురా లంటున్నది, లోపలిమాట బయటికి రాకుండా కొంచెము మాగుతాను.

(చింతామణి వచ్చును)

దాసి—ఏమమ్మా, కొంచెము శాంతించకూడదా? ఓపికలేదా? ఇల్లు విడచి ఇప్పుడే రావలెనా? చూచేవాళ్లే మందురు?

చింతా—అనుకోనీ, నే నోర్వలేను. స్నానానికి పోతూన్నాను.

దాసి—ఏడీ, అతడిక్కడా కనబడడే! గొప్పింటివాడు కదా? నీవు కొద్ది చేతలు చేస్తే సహించునా?

చింతా—నే నేమన్నాను! నీ వింట్లో లేవు-నేను భోజనము చేస్తున్నాను, అందుచేత అలస్యమయింది .. ఆపాటి దానికి రాత్రిఅంతా గొణగొణలే,మాటా లేదు,మంతీ లేదు. నన్ను నిద్రపోనివ్వలేదు, తెల్లవారేదాకా నిష్ఠూరాలే! ఒళ్ళుమండి నేను మాటాడలేదు-వెంటనే మేడదిగినాను ఆతనికి నాకూ కోపము వచ్చింది-రెండు మూడుసార్లు తిరిగీ వచ్చెను, కాని నేను పల్కరించలేదు.

బిచ్చ—అదిగో-ఆచెట్టుకిందనున్న యాతడేనా?

దాసి—ఎక్కడ?

బిచ్చ—(చింతామణితో) ఇదిగో వినుం-(దాసితో) నీవు కాదు. అతడు వచ్చు ననుకొంటున్నారు కాబోలు! అతడిక రాడు.

చింతా—ఎక్కడున్నాడు?

బిచ్చ—ముందు నీయింటికి పద-నీ వేమిచేస్తూన్నావో చూడవలెను, ఏలాగు భోజనము చేస్తావో గాంచవలెను, ఏమందువో వినవలెను; అప్పుడు మరిచెట్టుదరికి పోయి ఆ మాటలు చెప్పవలెను. అద్దరి నాతడున్నాడు-(బిల్వమంగళుడు పాదలో దూరును).

చింతా—దాసీ, చూడుచూడు-ఆపాదలో దాగుకొన్నాడే!

బిచ్చ—— పాట

గౌరీమనోహరి రాగము-((బ్రోవనమయమిదే రామయ్యవరుస)

సరసుడు దూరెనుగా పొదలో-సరసుడు దూరెనుగా పొదలో।

మరిమరినిన్ను మరపించుచుండె-

చేరివాని చెంత జేర్చుకొమ్మనీదు॥ సర॥

మనసులోని మా-టను దెల్పడాయె-

ధనము లేమి చిన్నతనము నొందెనో?

వనములోన జీ-వనమునల్పునేమొ

-కనుమువాడద్దరి-గొనజూచు చుండె ॥సర॥

బిల్వ——(స్వ) దానికి నాచింతేలేదు-నవ్వుతూన్నది-(ప్రకా) కట్టలుకొనడాని కిట్లు వచ్చినాను- కంటపడ్డావు కావున ఒకమాట చెప్పదను.

చింతలోననున్న చిరునవ్వు వెలయునా?

విశ్వదాభిరామ వినుర వేమా.॥

చింతా——ఏమన్నావు? కర్ర లెందుకు? నీచితిపైన పేర్చుటకా?

బిల్వ——నీ వుదార వనుకొంటిని కాని వట్టి తుచ్ఛ రాలవు సుమా!

చింతా——అబ్బో! నీవుదారుడవా? నీవనులే తెల్పు తూన్నవి లే-ముందేతి కంకణమ్మున కద్దమేల?

దాసి——అయ్యా, నామాట వినండి-మీరు గొప్పవారు గనుక ఈమె మాటలు పాటించకండి-చింతామణీ, నీవన్న

మాట బాగాలేదు సుమా!

బిల్వ...దాసీ, నీవేమీ చెప్పనక్కరలేదు-ఇక నేను రాను. నా దుఃఖమంతా నీ కొకనాడు తెల్పుతాను-నేను గొప్పయింటివాడను, గౌరవ మెచ్చటపొందిన నక్కడుంటాను. కడుపులో లేనిది కొగలించుకుంటే వస్తుందా?

చింతా—ఏమీ? నేను నిన్నేమన్నాను? దాసి యింట్లో లేదు—నేను భోజనానికి కూర్చున్నాను, అందుకోసము తలుపు తీయడమునకు జాల మైంది, ఈపాటిదానికే నీ మనసులో కోపాగ్ని రాత్రిఅంతా రగులుతూనే ఉండనా? గౌరవ మెక్కడ కల్గిన నీ వక్కడికిపోదువా? నేనిదివరలో చెప్పినాను-బాగా ఆలోచించుకో.

దాసి—నా దొకమాట- అడవాళ్లిట్లు వీధిలో పడడము అన్యాయము.

చింతా—నీనెత్తి! నేను జలకమాడ వచ్చితిని-న న్నెందుకు నిందిస్తావు? ప్రొద్దుటనుండీ ఇక్కడ హాయిగా ఉన్నాడు. అతనికేమి? ఏమయినాడో అని నేను చస్తూ ఉన్నాను. ఒక మాటైనా కనిపించలేదు!

దాసి—అయ్యా! ఇ దన్యాయము కాదా? ఆడది, చిక్కిఉంది, ఆమెగతి "తానుండీ తనతల్లి గొడ్రా" లన్నట్లుంది.

బిల్వ—చింతామణీ, నిన్ను చూస్తే నాకు విచారముగా నుంది.

చింతా—అయితే కోపముపడక తిన్నగా ఇంటికి వద.

బిల్వ—ఇప్పుడు రాను. నేడు మాతండ్రి తద్దినము. వేళ మీరుతూన్నది.

చింతా—అట్లైన ఆలస్య మెందుకు? కోపములేదని చెప్పి ఇంటికిపో.

బిల్వ—ఆఁ కోపమెందుకు?

చింతా—ఆలాగు కాదు- ఇటు విను. ఇప్పటికే పొద్దెక్కింది. "నాకుకోపములేదు" అని నీవనేదాకా నిన్ను పోనీయను.

బిల్వ—నాకు కోపము లేదు.

చింతా—సరే, ఇక నింటికి పో, నేను స్నానానికి పోతాను; త్వరగా ఏరు దాటు-సాయంకాలము వత్తువా?—కాదు, కాదు-నే డేరు దాటరాదు కదా!

బిల్వ—అట్లైన సన్నెట్లు రమ్మంటావు!

చింతా—నేడొద్దు- రేపుదయము రా - రాకుంటే ఒట్టు సుమా!

బిల్వ—రేపేలాగు రాగలను?

చింతా—చూచినావా దానీ నీ ఉదారుడు! నేడు పోతున్నాడు, ఈరాత్రి కంట పడడు, రేపుదయమైనా రా జాలడట!...కోపమే లేదట! కోపము నాకులేదు, ఉన్నమాట అన్నాను.

బిల్వ—ప్రొద్దుటే ఎట్లు రాగలను? కోపముతోనన్న

మాటా ఇది! పనిపాటు లుండవా!

చింతా—అదంతా నాకు తెలియదు, రేపు నాకుంటే బట్టు వేస్తున్నాను-నన్ను చంపుకొన్నట్టే.

బిల్వ—ఆలాగే వస్తానులే.

చింతా—వస్తానులే కాదు, రేపు మధ్యాహ్నము సరికి నీ విక్కడికి రాకుంటే మీయింటికి నేనే వస్తాను.

బిల్వ—తప్పకుండా వస్తానని చెప్పడ మేలాగు?... (పోవును)

బిచ్చ—అయ్యా, బాపనయ్యా, నాకిస్తానన్న దేదీ? (పోవును)

దాసి—కోపము తగ్గిందని తెలిసీ ఇంటి కెందుకు తీసుకొని పో లేదూ?

చింతా—తండ్రిశౌర్ధము పెట్టుకోవద్దా! ఇంటికి కొని పోతే ఏలాగు?...ఈరాత్రికి వీనిపీడ వదలింది...అబ్బబ్బా... నాకు కైదే కదా? కొంగు వదలడే, ఎటూ కదలనీయడు... రాత్రి అంతా గుసగుసలే! తలా లేదు తోకా లేదు...నిన్ను వలచినాను, నిన్ను వలచినాను, అని ఒకటే రోకలిపాట! వలచి నన్ను కొన్నాడా?...అదిగో చూడు, మళ్ళీ వస్తున్నాడు! (బిల్వమంగళుడు వచ్చును.)

బిల్వ—ఈరాత్రి నేను రాను, నా బట్టలు జాగ్రత్త సుమా!

చింతా—విన్నావా దాసీ, బట్టలు వీధిలో పార

వేయుదునా?

బిల్వ—అంతదానవు . కనుకనే చెప్పుతూన్నాను. (పోయివచ్చి) చూడు-చిలక, గోరింకపిల్లలకు కందిగింజ శనగ గింజ మేతపెట్టు (పోయివచ్చి) నీళ్ళిమ్మా, లేకుంటే గొంతు కార్చుకొని పోతుంది.

చింతా—మేతా నీళ్లూ పెట్టవలెనేమి! గొంతుక పిసిగి గోతిలో పెట్టెదను, లేదా మెడనులిమి మింట నెగుర గొట్టెదను.

బిల్వ—అబ్బో! నీ వంతదానవే! కనుకనే చెప్పుతూన్నాను. అవి మాటలాడితే ఆడనీ.

చింతా—చాదస్తపు బాపడా, ఇంటికి పో-(శాద్ధము పెట్టవలె నంటివే! తిండెప్పుడు తింటావు? (ప్రొద్దెక్కింది పోవయ్యా.

బిల్వ—ఇదిగో పోతున్నాను. (తిరిగీవచ్చి) చెప్పమరచినాను, లేడిపిల్లకు గడ్డివేసి, కొమ్మ కర్రకి కొట్టుకోకుండా కట్టు, జొరావరిచేస్తే కోపగించకు, నేనుపోయివస్తాను.

చింతా—అనడమే గాని ఆచరణము లేదే! నాకు స్నానానికి వెళయింది. రేపుదయము వత్తువా?

బిల్వ—చూదాము లే...

———

—• రెండో రంగము •—

(బిచ్చగాడు, సాధువు)

బిచ్చ—నరేకాని ముం దీమాట చెప్పండి, మీరు రప రాధపరిశోధకులు కారుకదా?

సాధు—శివశివా! ఎంతమాట! నాపూర్వోత్తరము వినుఁ-నేను మొదట నవాబుకొలువులో నుంటిని, నాపేరు రామకుమారుడు. ఇది కలికాలము కదా? అధర్మభీతి గల వాని కాపదలు మెండు. నేను కొంతధనము దొంగిలించినా నని నాపై దావా తెచ్చినవింటనే నాకు వైరాగ్య ముదయించి కాశికి పోగా, అక్కడ నాపూర్వభవపుణ్యవిశేషము వల్ల నాకొక గురువు లభించెను-అతడు సిద్ధుడు-పండ్రెండేండ్లు నన్ను తన సుతునివలె చూస్తూ నా కుపదేశించెను.

బిచ్చ—సొత్తు దొంగిలించినందుకు పోలీసువాళ్ళు పట్టుకోలేదా?

సాధు—శివశివా! నేనేమి? దొంగలాడడమేమి! ఎవరో కట్టినివా ళ్ళీకించదంతి పుట్టించినారు.

బిచ్చ—అయితే పోలీసువాళ్ళు మిమ్మేమీ చేయ లేదూ?

సాధు—"యతో ధర్మస్తతో జయః", దైవకృపవల్ల ప్రమాద మేమీ ఘటిల్ల లేదు.

బిచ్చ—మీరు రదృష్టవంతులు! నేను మరుగుదొడ్డిలో

దాగున్నా నన్ను బయటికీడ్చినాడు!

సాధు—నాగురువుగారి కృపవల్ల యోగశాస్త్రము, ధర్మశాస్త్రమూ, చికిత్సాశాస్త్రమూ మొదలయినవాటి నభ్యసించినాను. ఎప్పుడూ జగత్క్షేమంకరములైన కార్యములే చేస్తూందును, నిన్ను శిష్యునిగా నొనర్చుకోవలెనని ఉన్నది; నీవు త్యాగివలె నున్నావు. నీచరిత మెట్టిదో వినవలెనని ఉంది, చెప్పుము.

బిచ్చ—మీ రపచారపరిశోధకులు గారని నాకు నమ్మకము ఇప్పటికి చిక్కింది. అందరి తలవాతా ఒకతీరున నుండదు. నేను చిన్నప్పుడు మత్తువస్తువులు సేవించి యిల్లు గుల్లచేసి తుదకు కడుపుజబ్బుగక బంగారుపూత పూసిన గిన్నె దొంగిలించి దానివల్ల ఒకమాసము హాయిగా గడిపినాను. నేనూ కాశికిపోయి ఒకపూజారి తలపై నున్న బంగారు వస్తువు దొంగిలించినాను.

సాధు—సరిపోయింది. నాకు తగిన శిష్యుడవే!

బిచ్చ—మీదయవల్ల ఎట్టి పనైనా పట్టుబట్టి సాధించగలను, కాని ఒక చిక్కుంది. నేనెక్కడ కనబడితే అక్కడ పట్టుకొమ్మని గవర్నమెంటువారి వాకు ముంది.

సాధు—దానికొక ఉపాయ ముంది; జడలు ధరించి ఎర్రశాఠీలు గట్టి బళ్ళంతా విభూతి పూసుకుంటేసరి.

బిచ్చ—ఆవేషముతోనే నేను దొంగిలించినది. అందుచేత జడలు కత్తిరించవలసి వచ్చింది.

సాధు. నావద్దనుంచే నీకు భయాన్ను లేదు. అంత ధ్యాసవిద్యచేత సిన్న దానగలను.

బిచ్చ—అందుకే మీరదృష్టవంతు లన్నాను. పోలీసు వాళ్ళ కళ్ళు సూక్ష్మగ్రాహ్యములు. సీట్లో దాగుకొన్నా జాడదీసి అవి దొంగవి బైట కీడ్వగలవు.

సాధు—నాదగ్గర నుంచే నీకు భయ మనవసరము.

బిచ్చ—సరే-ఈ వినోద మెన్నాళ్ళో! ఇందు దొన గేమి?...అయ్యా, మీరు మాటలాడుతారా, లేక మూన ముద్ర వహిస్తారా?

సాధు—యోగ్యులతోమాత్రమే మాటలాడడము.

బిచ్చ—జ్ఞానపత్రి సేవిస్తారా?

సాధు—అప్పుడప్పుడు మోతాదుగా.

బిచ్చ—మీ కష్టాంగసిద్ధి యైందా!

సాధు—అది పరమరహస్యము.

బిచ్చ—వచ్చినవా ళ్లందరినీ యాంచితురా, యిచ్చువచ్చిన వాళ్ళనే అడుగుదురా?

సాధు—హోమకుండము ముందుంటుంది-ఇష్టమున్న వా ళ్లేమైనా ఇచ్చెదరు.

బిచ్చ—సరే-మీ యాశ్రమ మెక్కడ?

సాధు—గుడిగాని గుండముకానీ చూసుకోవలెను.

బిచ్చ—సరే-వంతుకు పంపక మీరాగు?

సాధు—నాకు కుటుంబ ముంది, వాళ్ళకి నెలకి పది

వేనురూపాయిలు పంపించవలెను. మాఅమ్మ, నాభార్య, ఇద్దరుపిల్లలూ ఉన్నారు. వాళ్ళఖర్చులు పోగా మిగిలినదానిలో నాకు పదివంతులు, తక్కిన నవి నీవి.

బిచ్చ—మీకు సాధువుల మర్యాద తెలియునట్లుంది. శిష్యునికీ గురువుకూ భాగము సమానము కావలెను.

సాధు—దానికేమిలే-నీవు నాకు శిష్యుడవైన చాలు. నీకుతోచిన గురుదక్షిణ మాకర్పిస్తూ ఉండు.

బిచ్చ—అదీ మేలైనమాట!

సాధు—నేటిరాత్రి చిన్నపని ఉంది.

బిచ్చ—నాకుకూడా కొంచెము పనిఉంది.

సాధు—ఒకర్తెయింటికి నేను పోవలెను.

బిచ్చ—నేనుకూడా ఒకచోటికి పోవలెను.

సాధు—అద్దరినా?

బిచ్చ—నురేఖా?

సాధు—నరే-నేడే దానిని మురిపించుకో-

(పిచ్చిది పాడుతూ వచ్చును)

సింహేంద్రమధ్యమరాగము—(నతజన సరిపాలయ-వరున)

ఎటనుందువో-ఎరుగనునీ - వెటురాగదే-మాఅమ్మ

కటకట పల్కరాదానే-నిటుల మొరలనిడుచుబిల్వ ॥నెట॥

పోనీ నాయనను పిల్చునా? అబ్బబ్బా, ఎవరూ పలకరు-పాపాణి తల్లి పాపాణమే కదా?—అమ్మా, అమ్మా-ఒక్కసారి కంటపడవా?

సాధు—ఆహా! ఏమి మధుర గానము!

బిచ్చ—నీ వెవ తెవు? ఎటు పోతున్నావు?

పిచ్చి—నేనా—వెర్రిదాని కూతురిని-పిచ్చిదానిని-

బిచ్చ—నీకు పెళ్ళి అయిందా?

పిచ్చి—ఆహా! పిచ్చివానికి నన్నిచ్చినారు! (పోవును)

సాధు—దీసిని పట్టుకో-చక్కగా పాడుతుంది.

బిచ్చ—మనపని శాగానే సాగుతుంది.

సాధు—నీకు కూడా అష్టాంగసిద్ధి అలవడునే!

బిచ్చ—ఆలాగైతే నేనింకోశిష్యుని వెదకుకోవలెను-

—: మూడో రంగము :—

(బిల్వమంగళుడు శ్రాద్ధముపెట్టుచుండ పురోహితుడు మంత్రము చెప్పుచుండును)

బిల్వ—ఇదిగో మీకే స్వయంపాకము పితృప్రీతికై ఇస్తున్నాను. సూర్యాస్తమయము కాబోతూన్నది, మీ మంత్రము ముగిసేటట్లు లేదు.

పురో—ఆలస్యము మీదే-మీబోటి యజమానులిద్దరు దొరికితే ఇక మా జరుగుబాటు కేమిగొడవ! నిమంత్రితులైన బ్రాహ్మణులు ఉపవాసముచేత క్రుక్కినారు.

బిల్వ—నేను మడ్రసోపేతముగా భోజనము చేస్తినా?

పురో—మీరు వైదికకర్మల నిట్లాచరిస్తే మిమ్మల్ని వెలివేస్తారు.

బిల్వ—శోసపడకండి, లోనికి పోయి సమారాధన

సరిగా జరుగుతూన్నదో లేదో చూడండి- రామా!

(అతడు వచ్చును)

వడ్డన వాళ్ళ నిటు రమ్మను —(అతడుపోయి వచ్చి)

రాము—అయ్యా వడ్డనయింది-వడ్డన వాళ్ళు వస్తూన్నారు.

బిల్వ—సరే, నీవుపోయి అయిదు గిన్నెలలో అన్ని పదార్థములూ ఉంచుమను. అయ్యా-మీరు దయచేయండి- దేవతార్చనపెట్టె'లోపలికి గొనిపొండి, రామా, నీవూ వెళ్ళు.

పురో—అబ్బో? ఇంత తెలివియున్నదా? (ఇద్దరూ పోదురు)

బిల్వ—అయిన చాలునా? ఏదీ,— చింతామణి, దాసి--ఇద్దరు-గూడి కోమునలమ్మ, చింతామణి కోక కై--- నాకొకటి- ఐదు—నే సక్కడే తింటాను—అబ్బా! పళ్ళి మాను మీఘావరిణ ముందే! గాళివాన వచ్చునేమో?...ఏమి యురుములు, ఏమి మెరుపులు! (రాముడు వచ్చును)

రాము—అయ్యా! బ్రాహ్మణులకు వడ్డించిన అన్నములో ధూళిపడ్డదని వాళ్ళు లేచిపోతా మంటున్నారు.

బిల్వ—దానికి నేనేమి చేయగలను?—ఐదు గిన్నెలూ సిద్ధమైనవా? వాటిని పడవల రేవుకి చేర్పించు-నేను దొడ్డిలోకి పోతానే మిమ పట్టి బయటికి దాటుతాను. నన్నుగురించి ఎవరైనా అడుగుతే జ్వరము వచ్చిందని చెప్పు—వీ డెవడు? (గుమస్తా వచ్చును)

గుమా—బ్రాహ్మణులు భోజనము చేస్తూన్నారు, కుంభవృష్టి కురుస్తున్నది—రామా, ఇక్కడ డెందుకున్నావు?

బిల్వ—వాని కిట పనిఉంది-నీవు లోనికిపోయి సమారాధన చూడు.

గుమా—సమారాధన వర్షముచేత నాగింది.

బిల్వ—సరే—నాకు నూరుహాపాయిలు కావలెను, ఏలాగైనా జాగ్రత్తపెట్టు-తెలిసిందా?

గుమా—సొమ్మేదీ! ఇల్లు తాకట్టు పెట్టనలెను.

బిల్వ—ఏలాగైనా సరే.

గుమా—నేను లోనికి పోతాను. కొంచె మాగండి.

బిల్వ—త్వరలో సొమ్ము జాగ్రత్తపెట్టు-లేకుంటే ఫల మనుభవిస్తావు సుమా!

గుమా—ఆలాగే-ఇక నీకొలుపునకు నీభోజనులుకో వలెను.

బిల్వ—ఏమి వాడు! బయటపడకుంటే పడిపదొర కదు—ఎంత ఖర్చైనా అద్దరి చేరవలెను—(పోవును)

రాము—ఇదిగో తాళము చెవి, ఇక్కడే ఉంది. మతి లేదీయనకు. నాకు జీతము రాళ్ళు ముట్టనే లేదు. సాధ్యమై నంత చేజక్కించుకొనవలెను. విసిరిసమ్మకి బొక్కిందే కూలి.

—(నాల్గో రంగము)—

(శ్మశానములో నొక చితిపక్క పిచ్చిది కూర్చుండగా బిల్వ॥ వచ్చును.)

బిల్వ—ఇక్కడికి రెండుకోసుల దూరాన ఇంకో శే వుంది, అక్కడి జాలరివాళ్ళ పడవలో చిన్ననావలో ఉండక మానవు-అంతదూరము పోనక్కర లేకుండా ఇక్కడే తెప్ప గాని, లేక దుంగగాని, దొరికితే బాగుండును. విడిచేతుల నీదడము కష్టము. ఈచుట్టుపక్కల వెదకుతాను. అబ్బా! ఆకాశము చిల్లిపడ్డట్లు ముసలధారావృష్టి! ఇంద్రునికి కోపము వచ్చింది కాబోలు?...నేను రాకపోతే తాను వస్తానంది, పాపము, అద్దరి నది నానాలె నడుస్తూంటుంది...హా! ప్రాణే శ్వరీ! మనమిద్దరమూ చక్రవాకమిథునములాగు విరహావ్యథ ననుభవిస్తూన్నాము కదా? మనల ఈయేరు ఎడబాపుతూన్నది. ...ఈతుప్పచాటున వెలుగేమి? చితిమంట ఏమో? కాలమును నది కలకాలమూ పారుతూనే ఉండును. ఒకర్నికై కనిపెట్టు కొని యుండక దానితోన నది పోతూండును..నా కాకలి చేత ప్రాణములు పోవునట్లున్నవి...తుపాను పట్టినట్లుంది. పిశాచములు పోరునట్లు మేఘములు గర్జించుతూన్నవి. ప్రా ణమా, నీవు తుచ్ఛమని భావించియుందును గాని చింతామణి దర్శనమునకు వెలియాదు. కదా అని వెరచుతూన్నాను... ఏమి చేయుదును?...దాని ప్రాణాలూ ఇట్లే ఉండును, కాని ఆడది, అబల-ఏమిచేయగలదు? లేకుంటే ఏరుబాటి నిన్ను

బిగియార కౌగలించి ఏడ్చి నిష్ఠురము లాడదా? చింతామణి నాది, నేను దానివాడిని. నాప్రాణములు నావి కావు-చింతామణివి. దానికి నాపై నెంతప్రీతి!...ఏమి చేయడానికీ తోచదు, ఏరు దాటడ మేలాగు? ప్రవాహ మతితీవ్రముగా నుంది. ఈశ్మశానములో ఏదైన దుంగ దొరకదా? (ముందుపడిచి పిచ్చిదానిని చూచి) ఇదేమి భూతమూ, పిశాచమూ?... పిశాచమే! శవములను కాల్చుకొనితింటూన్నది. దీనిమనస్సు కరిగితే న న్నావలియొడ్డు చేర్చగలదు. నేను బ్రతికియున్నా నాప్రాణములు కుదుట లేవు. దీనిచేతిలోపడితే చావుతప్పదు. కాసి, పలకరించి చూస్తాను...ఓసీ! నిన్ను పోడశోపచారములతోను ఆరాధిస్తాను, అడ్డరిని వదలి చేర్చగలవా? తల్లీ! దయజూపి ధర్మము కట్టుకో. చింతామణికై నాచిత్తము తత్తర పడుతూన్నది.

పిచ్చి—ఏది ఏది చింతామణి? (ఎక్కడికి నేగినది?

మెడనున్న మణిహారము (వెడగువోలె కాటనుంటి,
ఆమె యెచటి కేగినదో? (అద్రిగుహల జేరినదా?
అడవిలోని కేగినదా? (అక్కడనే నిల్చినదా?
ఏడ నాకు దోచదాయె (ఏల బ్రతుకునాస యింక?
దేశదేశములను తిరిగి (దేహమెల్ల బూసియలిమి,
కడుపుమంట నార్పగాను (కడునశివపుమూటి నేను;
పిడుగువడగ నురముచాచి (బిసిముసి హృదయమున దోచి,
అన్ని చోటులను జూచి (అన్నిదుఃఖముల దాచి,

హృదయము తల్లడమంగ । ఎద నాసలు వడి సీంద,
చిత్తకమలము కు హేళి । వా త్తియుండు వసపాళి
రాదె సైకతశ్రోణి । ఏదీ? యేదీ? చింతామణి?

బిల్వ—(నవ్వి) ఇ దెవ రే? చింతామణి నెంగుకు పిలుస్తూన్నది?...ఇది భూతము కాదు, మానవగణములోనిదే! పిచ్చిదానివలెనుంది. నీవెవరే? చింతామణి నీ కేమవుతుంది?

పిచ్చి—చింతామణి నాది. పేరుపెట్టి పిలుచుకూడదు-సిగ్గు కాదా?

బిల్వ—అది ఆడదాని పేరు కాదా?

పిచ్చి—చింతామణియె నాదు । చిన్నారిచిలుక
ముక్తకేశిని అయ్యె । ముద్దుల కిరవు
కలుమ ల యిల్లాలు । కట్టదు బట్ట;
వరమిచ్చి వెతదీర్చు । వరశుభమూర్తి
సంతసింబును నామె । శివమున్పై నాడు;
రేవల్లెవాడలో । వ్రేవెలందులకు
వేణునాదము తాను । వినిపించు నెపుడు;
శిరమున జడలు నం । బరమునీ దిశలు
ఉండుసొక్కపు డా । వండిమల మీద
తాండవమాడుచు । తద్ధిమ్మియనుచు;
ప్రతిమయ్యె ప్రేమయే । ప్రభవింప నోవ:
రాసకేళులలోన । రమియించు బాల,
ఉవిదలలోనెల్ల । యాడుపతిరాణి,

వనమాల ధరియించి । వలపులో జిక్కి,
వనమాలి వెతకుచు । వనిత తా క్రుక్కు
పురుషుని ప్రకృతిని । పోషించుచుండు
విపరీతమగు రతి । వేడ్క దోపగను.
ఒక్కచో శవము వే । రొక్కచో చపల,
ఏకాకృతిగ నుండు । నెందుజూచినను,
కాలంపునియమముల్ । గానరా వచట,
లేదు హిల్లోలంబు । లేదు కలకలము,
నిమ్నకు తొక్కిన । నీరంబువోలె
నిశ్చలంబై దోచు । నెచ్చట గనిన.
మానసము వాక్కును । గానంగలేవు,
ఆది యంతము లేని । యతులస్వరూప,
రూపము న్నామము । రోయలే రెవరు,
గతమును భావియూ । గానంగరావు,
అంతయు ప్రకృతంబు । వింత గొల్పెడును;
చింతామణివెు నాదు । చిన్నారిచిల్క.

బిల్వ—నా చింతామణేనా? ఇన్నిదినాలనుండీ ఆమె రూపసీమను గాంచలేకున్నాను. అదియువాఙ్మానసగోచర! ఎట్లు చేరగలను? ఏమిచేయుదును? చింతామణీ, చింతామణీ, ఇక్కడే నాప్రాణాలు విడువవలసివచ్చునా ఏమి? దైవమా!

పిచ్చి—ప్రాణములు పోగలవా?...లేదులేదు-అవి పోవు-నీటిలో నురికినాను,-నీ రెండిపోయింది.అగ్నిలో పడ్డాను-

అగ్గిచల్లారింది...ఆహా! నామనోహారిణి ఎక్కడ నుందో? మన మిద్దరమూ చెరియొకచోటా వెదకుదాము రా. అమ్మా! అమ్మా!ఎక్క డున్నావు?ఇక్కడ అవతరించరాదా?

బిల్వ—నిబిండాంధకారము, దిక్కు తోచదాయెను! ప్రాణము పోజాలదన్న మాట నిజమే. అయ్యో! నాప్రాణము పోతే చింతామణిని చూడడ మేలాగు? మేఘగర్జనమూ,నీకు జడియను. నదీతరంగములారా!మీ కోలాహలముకు వెరవను. దేహమా!నీయందలి మమకారము విడిచినాను. చింతామణిని గాంచకల్లుదునో లేదో అను సంశయము మాత్రముంది. అదిలేకున్న నీ వొక నదివా? పిల్ల కాల్వపాటి ఉండవు-సముద్ర మైనా దాటడానికి సిద్ధము-చింతామణీ, చింతామణీ!

పిచ్చి—చింతామణీ!నిన్ను గనగోరడము వృథా.పిచ్చి దానన్నై ఇల్లు విడిచితిని-ఎంతవెదికినా కానరావు, ఎంతపిల్చినా పలుకవు-రాత్రి భయంకరమై యున్నది. అదిగో!నాపిచ్చివాడు! మొగ మలాగే ఉంది. ప్రాణప్రియ చింతామణి ఒంటరిగా నుంది-నేను పోయెదను. .. .. (పోవును)

బిల్వ—నేనూ చింతామణిని గాంచెదను-చింతామణీ!

(నదిలో దుముకును)

రెండో అంకము

ఒకటో రంగము

(చింతామణియింటిలో సాధు బిచ్చగాడు)

సాధు—నీ కీయింటి వద్దనేనా పని?

బిచ్చ—బోను-మాట యిచ్చినాను, దానిని మరతునా?

సాధు—పనేదో చెప్పు వింటాను.

బిచ్చ—చిన్న పనే. ఈయింటియజమాని తానిక్కడ లేనప్పు డిక్కడికి ఎవరెవరు వత్తురో చూడుమని నన్నంపినారు. ద్వారము దగ్గర ఉంటిని, వర్షము కురుస్తూంటే లోనికి వచ్చినాను. స్త్రీ నితరుల వంచింపబోయి వారే వంచింపబడుదురు. నేను పరదేశినని కేక వేసినాను-అటుకులు, బెల్లము, పెరుగు, పెట్టినారు. నన్ను పోల్చినారేమో—"ఆమాడు మొగమే పంపించియుండు" సన్నారు. ఇల్లు ఎపరో తుడుస్తూఉంటే జల్లు కొట్టుతున్నదని కేక వేసితిని, ఈమూల నుండు మన్నారు. నీవు రాత్రి అంతా మేలుకొని యింటి వెలుపు చేత?

సాధు—నీవిటనున్నావని తెలుస్తే రెండుమాటలు నేర్పియుందును.

బిచ్చ—ఇప్పుడు నేర్పిన ప్రయోజనము లేదు-మేఘుము లింకా విరియలేదు, మునుగుదన్ని మూడంకెవేసి నిద్రపోయెదను. శిష్యుడు చేయవలసినవని నే నెరుగుదును.

సాధు—దాసి యిటువస్తే నేనొక గొవ్వసిద్ధుడ నని చెప్పు.

బిచ్చ—ఆలాగే-ఈ దాసీతో వ్యవహారము సామాన్యముకాదు.నీమాట లిక్కడ సాగవు-అది కత్తికోతకత్తె. గురుశిష్యసంప్రదాయము చెల్లేటట్లులేదు. నీవు దానికి బోధించినది నేనెరుగుదును. రాధాకృష్ణనాటక మాడవలెనని నీ యూహ-అది తెనిసినవాడను గనుక నీతో ఈ ప్రసంగమెత్తినాను.

సాధు—నాశిష్యుడవని అను-అందు ప్రమాద మేమి?

బిచ్చ—నీవేషము గంభీరముగా నుందిగాని దానికి తగిన యోగ్యత నీకు లేదు. తెలివితక్కువ కాకుంటే తెల్ల వారిన తరువాత గురుశిష్యధర్మ మెందుకు? నిశీథమున నిష్ఠయందున్నప్పుడు గురవేనమః యందును.

సాధు—నీవుపోయి పరుండు-నే నీదాసితో కొంత ముచ్చటించవలెను.

బిచ్చ—తెల్లవారిన పిమ్మట కూడదా? తత్పూర్వమామె దర్శనమే దుర్లభము. పట్టెమంచముపై పరుండిన

పడువుకత్తె పైకముచూపితే పరుగెత్తివచ్చును గాని రుక్మాకు పేరుల చప్పుడు విని ఈవంక వచ్చునా? పాటపాడితే గాని నీకు పైకమబ్బదు. అందుచేతనే కాబోలు పిచ్చిదానిని చేజిక్కించుకొనయత్నించినావు-అదిశ్మశానమునకు పారిపోయినది.

సాధు—వెర్రివాడా, నాకుకాదు, నీకని నేనుచెప్పలేదా?

బిచ్చ—హరిహరీ! ఇది నేనెరుగనను-నీవు వగకాడవు గనుక పిచ్చిదానిపైనాసవిడిచి దాసికొరకు తల్లడిల్లుతూన్నావు. నాదగ్గిర దాచకు-ఆవులిస్తే పేగులు లెక్కపెట్టేవాడను సుమా! ఈదాసి ఆడదైనా నూరుగురు మగవాళ్ళను చంపి పుట్టింది బాబూ! అదిగో బ్రహ్మరాక్షసిలాగు వస్తూన్నది-(పరుండును.)

(దాసివచ్చును)

దాసి—ఇద్దరు పెద్దమ్మ లిక్కడ చేరినారూ? తాళము పగులగొట్టి లోన దూరలేదు కదా!...వీళ్ళు దొంగలు కారు. ఓహో అయ్యగారు దయచేసినారా?

సాధు—వచ్చినాను.

దాసి—నేడు మాయజమానిగారు రానందున యజమానురాలివద్ద నుండవలసి వచ్చింది. ఇక్కడికి రావడము మాట మనస్సులో పెట్టుకొనే ఉంటిని-చిన్న కునుకు పట్టింది. పాపము మిమ్ము కష్టపెట్టినాను, పొగాకైనా తేలేదు-పొద్దు పోయినప్పటినుంచీ యిక్కడే ఉన్నాను. ఇంటికి పోలేదు-ఏమి చేయడానికీ తోచలేదు. దీపము వెలిగించి పొగాకు తెచ్చి అరుగు మీద కూర్చుండి మీయుపదేశము వింటాను... (పోబోవును)

బిచ్చ—చూచినావా దీని విశ్వాసము! తిరిగి వస్తా నంది-నీవు నన్నెరిగినట్లు దానికి తెలియనీయకు-ఇద్దరినీ గెంటి వేయుగలదు.

సాధు—పొగాకు కేమిలే-నీవుండు. నేను రామేశ్వ రము, హరిద్వారము, నాసిక, పూరి చుట్టివచ్చినాను గాని నాకు నచ్చినవా వైక్కడా కనబడలేదు.

దాసి—ఆమాట నిజమే. అట్టివాళ్ళు దొరకడము అలభ్యయోగమే. నాకిప్పటికి ఇరువైయొక్క-సంవత్సరములు గడచినవి. ఆఁ. చైత్రామాసానికి పందొమ్మిది నిండినవి, నాకూ అట్టివాళ్ళు లభించలేదు.

సాధు—నీవుమాత్రము నాకు చక్కగా నచ్చినావు.

దాసి—గట్టిగా మాటలాడకు. ఇక్కడో బికారి యున్నాడు, వాడిచెవిని మనమాటలు పడితే మనకిద్దరికీ పొస గడము కష్టము.

సాధు—నీకు రాధాప్రేమతత్వ ముపదేశించ వలె నని నా కోరిక.

దాసి—మంచిమాటే.

సాధు—సావధానముగా వినుఁ. ఈ సంసారసాగరము దాటవలెను.

దాసి—ఔను.

సాధు—దానికిముం దీవేశ్యావృత్తి మానవలెను, వెలయాలిమై యుంట వెరిగికాదె!

దాసి—నాసంగతి నీవెరుగవు-పురుషుని చూడగానే గుణము పోల్చగలను. దేవతార్చనము చేయక నీరైనా తాగను. నాయం దనుగ్రహించి నాయింటికి వచ్చినవానిని నాథునిగా భావించి పరపురుషుని కన్నెత్తిచూడను. ఈరీతిగా ఇరువైరెండేభ్యా ఒక్కరిపోషణమందేకాలక్షేపము చేసినాను.

సాధు—నాభావము నీకవగతము కాలేదు-నే నుంచు కోవడముమాట ఎత్తలేదు-ప్రేమవిషయము పల్కుతున్నాను.

దాసి—కావచ్చును. ఆడదానను గనుక విశదముగా చెప్పినకాని బోధపడదు.

సాధు—అట్లైతే - రెండుమాటలలో తెల్పుతాను. నేను నిన్ను రాధగా చూచుకొంటాను, నీవు నన్ను కృష్ణుని గా నెంచుకో. పిదప నీకిష్టమువచ్చినట్లు చేసినా పాపముండదు...రాధ వవుతావా?

దాసి—విచిత్రమాట నాకు తెలియలేదు.

సాధు—రాసరసమయివై నా రాధవు కా, నీకు ప్రణయకోపము వచ్చునా, నీపాదములు పట్టి నే నలక తీర్చుతాను...నేను వేణుగానము చేసెదను, నీవు "ఏడీకృష్ణుడు? కృష్ణుడేడీ?" అని సాక్కి సొలసిసోలుతావు...తెలిసిందా?

దాసి—నీవు నన్ను పోషింపగల్గితే అన్ని ఆటలాడుతాను. కూటికీ గుడ్డకీ యిచ్చిన చాలును. పరుండడానికి పరువక్కరలేదు,చాపైనాసరే-నగలుపెట్టినా మానినా ఏమీఅనను.

సాధు—నేను బ్రహ్మచారిని, సామంతుడను కాను.

ఒకటిరెండు విద్యలు మాత్రమే ఎరుగుదును, భస్మాలు చేస్తాను, బంగారము చేయగలను.

దాసి—బంగారము చేయగలవూ ?

సాధు—శ్రీగురుకటాక్షమున ఆవిద్య నేను నేర్చగలిగితిని, నీ కుపదేశిస్తాను.

దాసి—అబ్బో! అలాగైతే నాబోటివాళ్ళను పదిమందిని పోషించగలవు . (స్వ) నన్ను బుట్టలో వేయవలెనని చూస్తున్నాడు!

సాధు—ఆవిద్య నేర్చుకొన్నాను, ఇంతవరకూ ఎప్పుడూ చేయలేదు; గురువుగారు "బైరాగికి బంగారు మెందుక"ని నిషేధించినారు. ఆవిద్య ఇతరుల కుపదేశించుమనే గుర్వాజ్ఞ. నీవు నారాధ్వైతే నీకు నేర్పుతాను. సంవత్సరము నా చెప్పు చేతలలో ఉంటే సకలవిద్యలూ ఉపదేశిస్తాను.

దాసి—(స్వ) నన్యాసికి సొత్తక్కరలేదు కాని సానికావలెనట! వీడు టక్కరి లాగున్నాడు, ఇంటినుండి గెంటవలయును, లేకుంటే హాయిగా నిద్రపోనీయకుడు. (ప్ర) సరే, మీరు పొద్దుగుంకేసరికి రండి, నేను నిద్రపోవలెను. (బిచ్చగానితో) ఓరీ మొద్దా ! నీవూ నడువు, నేను లోనికిపోవలెను, ఇద్దరూ దయచేయండి.

(గోడమీదనుండి బిల్వమంగళుడు దుముకును)

అయ్యొబాబో! దొంగర్రో! దొంగ! ఇల్లు దోపిడవును!

(లోపల, ఏమే, దాసీ, ఏమిటాగోల?)

కావమ్మా! దీపము తేవమ్మా! ఏదో మూల్గుతూన్నట్లుంది.

(దీపము పట్టుకొని చింతామణి వచ్చును)

చింతా—ఏమిటే? ఏ మూగగోల?

దాసి—(బిల్వ॥ చూసి) చూడమ్మా-అయ్యగారు!

చింతా—మూడుముళ్ళము మళ్ళీవచ్చిందా? ఇక నన్ను కొరుక్కొని తింటాడు-అదేమి మూలుగుతున్నాడు?

దాసి—గోడమీదనుండి గెంతినారు, దెబ్బ తగిలింది, ఇనుకు పట్టిందేమో?

చింతా—నామెడ కురిపోసినాడు-నాకేమి దిక్కుదేవుడా?

బిల్వ—చింతామణీ-నీరు కొంచెము తే.

దాసి—బతికియున్నారమ్మా, భయము లేదు. జీవముంది.

చింతా—లేకుంటే నాప్రాణాలు తీయడ మేలాగా?

దాసి—ఇటురా, చేతులుపట్టుకొని తీసుకొని పోదాము.

చింతా—ముందు లేవనెత్తి కూర్చోపెట్టు.

బిల్వ—దాసీ, నీవు నన్ను ముట్టకు, చింతామణీ! కాగిలిచ్చి నన్నెత్తు.

చింతా—ఆఁ. దాసీ, ఎత్తవే-లే లెమ్ము, నేను రావాలా?

దాసి—అయ్యా! నీకు బుద్ధి ఉందా?

చింతా—ఓసి, నీచిన్నతనము కూల! సంగతిగ్రహించ లేకపోయినావు-సాయంత్ర మా మొద్దును బంపినాడు, నే నెవడినైనా నరసుని పెట్టుకొన్నానేమో స్వయముగా చూడ వలెనని అర్ధరాత్రికి తానే దయచేసినాడు.

బిల్వ—చింతామణీ, నిజముగా నిన్నుచూడ వచ్చినాను సుమా.

చింతా—(ముక్కు మూసుకొని) ఆబ్బా! ఈ దుర్గంధ మేమిటి? (ముగ్గురూ పోవుదురు)

బిచ్చ—చూచినావా? ఎంత మూర్ఖుడవో. సంతకి సన్నజాజులు తెస్తారు, కాని చవిటినున్ను తెస్తారా? ఇంకా ఆలోచనెందుకు? బయటికి పద, లేకుంటే చీపురుదెబ్బలు తప్పవు. నేనూ వత్తునుకాని నాకింకా ఆశ పోలేదు. (దాసి వచ్చును)

దాసి—అబ్బే! అయ్యగారు ఒంటికేదో పూసుకొని రాలేదుకదా? ముక్కులో నరాలు కుళ్ళిపోతూన్నవి. శవము కంపు!

(చింతామణి వచ్చును)

చింతా—దాసీ, కుళ్లిన మాంసమే! పురుగులు గుల గులలాడుతూన్నవి. పక్కంతా పాడైంది- ఇల్లంతా పాడు కంపు -ఏలాగు పోతుందో?

సాధు—దాసీమణీ, నేను పోనా?

చింతా—ఈశవ మెవడు? వీడినికూడా పంపినాడా?

దాసి—ఇంకా ఉన్నావా? ఒకసారి చెప్పితే వినబడ లేదా?

సాధు—రే పాకసారి కంటపడుతావా?

దాసి—ఇప్పుడు దయచేయండి, రేపటిమాట ఆలో చింతాము. (సాధు పోవును)

బిచ్చు—ఏమమ్మో, యజమానురాలా, నేనుకూడా పోనా? నాకేమీ యివ్వవు?

చింతా—ఆఁ కొంచెముండు- ఏమి తల ఆడిస్తూన్నావు? అతనివెంటా రాలేదు, నన్ను చూడ వచ్చినానంటున్నావా; ఈజీవచ్ఛవ మెందుకు వచ్చినాడు?—ఇంత గాలివానలో ఏ రీసడ మేమి? కార్ధిక్యమూ లేదు గీర్ధమూ, లేదు. సర్వాబద్ధమే! ఏటియొడ్డునే ఎక్కడో దాగియుండెను—గోడ దాటడమేమి? గమ్మునగోడ నున్నగా ఉండి, దన్నూ లేదు దాపూ లేదు.

(బిల్వమంగళుడు వచ్చును)

బిల్వ—చింతామణీ, నీవు తాడు జారవిడువ లేదా?

చింతా—ఏన్నావా? ఊసీ, ఎవరికోసమో గోడమీదినుండి తాడు జారవిడిచినా నట! చూచినావా చేలి?

బిల్వ—హాస్యము కాదు, నీతోడు- నిజముగానే తాడు పట్టుకొని ఎక్కినాను.

చింతా—ఊసీ, నీవు నాకన్న పెద్దదానవు- నీయెమటనే చెప్పుతూన్నాను, ఇట్టిమాట లింక పడలేను. ఒక

రూపాయి యిమ్మంటే ఊరల్లా గోల! లేకుంటే మరిపింతలు. ఇల్లూ వాకిలీ తాకట్టు. నిచ్చెనవేసి గోడదాటి ఇంట్లో దూరడము! పైపెచ్చు మనస్సులో నాలో మాటలు!

బిల్వ—చింతామణీ-నిచ్చెనపై నే నెక్కలేదు, తాడు పట్టుకొనే ఎక్కినాను. నూరు రూపాయిలూ జాగ్రత్తపెట్టుమని గుమస్తాతో చెప్పినాను, ఎల్లుండి యిస్తాను.

చింతా—ఏదీ, తాడు? చూపకుంటే చీవురు విరుగుతుంది.

బిల్వ—రా, చూపెదను.

చింతా—రా, దాసీ, చూచి వత్తాము. (పోవుచుండగ)

బిచ్చ—ఈనాడు నాగ్రహస్థితి బాగులేదు, రాత్రి కూలి పోయింది, నిద్రే లాభము-నన్ను వీళ్లు సాక్ష్యము వేయలేదు, బతికినాను. న్యాయాధిపతే విచారణకర్త! ఆమెమాట నిజమే, ఈరాత్రివేళ నది దాటడ మేమిటి! అంతా గోలలాగుంది—ప్రేమ యిలాటిదే కాబోలు! దూరాన ఉండి అంతా చూస్తాను.

—• రెండో రంగము •—

(గోడమీద పాము- బిల్వ॥, చింతా॥, దాసి, బిచ్చగాడు.)

బిల్వ—అదిగో చూడు, తాడు వేలాడుతూన్నది.

చింతా—ఏదీ! (గోడదగ్గరకు పోయి) అమ్మో!

ఎంత పామో! కొండనా గేమో?

బిచ్చ—ఔనండో, సర్పము తల గోతిలోకి దూర్చిం దంటే తోకపట్టి ఎంతలాగినా ఊడిరాదు. భయము వేయ లేను కాబోలు! మంచి తాడే దొరికింది! (స్వ) ఇతడే దొంగైతే నప్తపాశికారాలు దాటి సొత్తు కొనిపోవుగ కదా!

దాసి—వంపన్న నిట్టిది! ఇతడు నా మనసుకి నచ్చి నాడు, ఇతరులయుం దిట్టి(పేమ యుండునా? . కొట్టు, చీవు రుతో కొట్టుతానన్నావే!

చింతా—ఈ కాలసర్పమును పట్టుకొని గోడ దాటి నావా? భయము లేకపోయిందా భావనయ్యా? అదేమి ఎర్ర బారి చూస్తూన్నావు?

బిల్వ—చింతామణీ, నిన్నే చూస్తూన్నాను.

చింతా—ఏమి టాచూపులే? నేనేమి కొత్తసానినా?

బిల్వ—నీకుందమూ చందమూ.

చింతా—నది నెట్లు దాటగల్గినావు?

బిల్వ—ఈదగల్లుదునని నదిలో దుమికినిని. మధ్యకు వచ్చేసరికి తుపానురేగి ఊపిరి సలిపిందికాదు. ఒడ్డుంగ నా దరికి కొట్టుకొని వచ్చింది!

చింతా—ఈ కంపేలాగు వచ్చింది?

బిల్వ—అదేమో నాకు తెలియదు.

చింతా—తోక పట్టుకుంటే పాము కాటువేయలేదా?

బిల్వ—చింతామణీ-ఆ శ్మశానవాటిక సీవరుగవ్రు-తెలిసి

యుంటే ప్రాణ మతితుచ్ఛమనిపించును, పామునకూ, తాడు కీభేద ముండదు.

చింతా—నీకు మైమరుపు కలిగిందా? పిచ్చి పట్టిందా?

బిల్వ—నీకు ప్రేమమహత్వ మావంతైనా తెలియదు, కాని అతిసుందరివి! లోకమోహినివి!

చింతా—నెప్ప నాపై నిక చూస్తూన్నా వేమి?

బిల్వ—నామాట నిజమానో కాదో చూస్తూన్నాను. నాకు మతిలేదని నీ విదినరకే గ్రహించియుండవలసినది. నీవు హాయిగా నిద్రపోతూ ఉంటే నేను నీకు ఖమే చూస్తూ ఉంటాను. నీ వూపిరి నిడిచేటప్పుడు దశదిశలూ నాకు శూన్య. ముల్లె తోచును. నీవు కంట నీరు పెట్టితే నాగుండెలో శూల ముగుచ్చిన ట్లుండుగు. ఇది నీవెరుగవా? నాకు పిచ్చి పట్టకేమి? నాసర్వస్వమూ ఋణగ్రస్త మయింది, అని నేను లెక్క చేయ లేదు నిందమాత్రమే నా కాభరణ మయింది. నామాటలన్నీ నిజమని ఇప్పుడైనా తెలిసిందా? (పామును చూచి) నాకు మతి లేదనడాని కిదే దృష్టాంతము. నేను వెర్రివాడనే కాని, చింతా మణీ, నీవు అసమానసౌందర్యశాలినివి! నిరుపమాన రూప సుందరివి!

చింతా—సరిపోయింది-ఏమంటివి?

బిల్వ—నీ ప్రతిమ మనోహారిణివి. లేకున్న ఇన్ని దినాలు నిన్ను పూజింతునా! నీవు దేవివా, రాక్షసివా అని సంశయిస్తూన్నాను. దేవివైతే నామనోవ్యథ నెరుగగల్లుదువు.

నీవు రాక్షసివే, కాని కమనీయగాత్రవు, కాంచనమూర్తివి.

చింతా—నుంగప్పై ఈదినా నంటివే, ఏదీ దానిని చూపు.

బిల్వ—ఇంకా అపనమ్మకమే? గా, పోదాము.

—(మూడో రంగము)—

(నదీకూలము-శవము పడియుండును,
బిల్వ, చింతా, దాసియూ వత్తురు.)
(పాటసారులు పాడుతూ పోవుదురు)

మాయగా-జన్మము-మాయరా-పరికించిచూడగ ॥మా॥
మాయరా కాంచనము గాపిన-కాయ మిది తృణభంగురంబని
హేయమని-నర్వభోగంబుల-రోయు బుద్ధమని తెలియర॥మా
కాలచక్రము నిల్పబోదుర- ంచబోవు గతించు నిమిసము
కాంతలను కనకంబుపీడుము- కావు ము క్తికిసాధనములవి॥మా॥
సారము లేనట్టి సం-సారమునుచీకటిన నీకెటు
దారితోచదు తెన్నుదోచదు-సారిజాతునిగొల్వకుంటిన ॥మా॥
వార కాంతల మోహావిభ్రమ-వాగురులలో చిక్కబోకుము
వారిహృదయము ప్రేమశూన్యము-వాని మాటలు బూటకములే॥

బిల్వ—నిజము-సర్వమూ మాయ! ఈవిపులబ్రహ్మాండ మందు "నాది" అనదగిన దేదీ కానరాదు. ఎవరికోసము నదిలో నర్ధరాత్రి ఊరికిత్తనో అదే నాదికాదు! ఎక్కడైనా

ఏదేనా "నాది" అనదగింది ఉన్నదేమో చూస్తాను.

చింతా—ఓహో! ఏమి యీ నదీకోలాహలము! సముద్రములాగు ఓరు పెట్టుతూన్నది, దేశమంతా ముంచే లాగుంది!...ఇందులో ఉరికినావా?... ఏమి తెగువ!...ఏదీ దుంగ? ఎక్కడ పెట్టినావు?

బిల్వ—అదిగో! (శవము చూపును)

చింతా—ఇదా? అబ్బే! కుళ్ళిన శవము!...నీమాట లన్నీ నిజము, నాకు సమ్మకము పుట్టింది...నీకు తప్పకుండా మతిపోయింది! రోష లేకపోయింది! సిగ్గూలేదు, లగ్గూలేదు; బిడియములేదు, భీతిలేదు-తా డనుకొని తాచుపాము పట్టుకొన్నావు, కర్రయని శవము కొగలించినావు!...నే నిదివరలో ఒకమాట వినాన్ను, నేటి కది నిజమయింది...నీచిత్తము వేశ్యనగు నామీద లగ్నముచేయక హరిపాదపద్మములందు ఏకలక్ష్యముగా లగ్నము చేసితివా, అది సార్థకమై యుండును. ని న్నేమందును? అర్ధనిశీథమున ఘోరమైన తుపానులో నిండు నదిలో దుమికి, శవముపై ఈదుకొని వచ్చినావు! ఇది విన గానే ఒళ్ళు గగుర్పొడుస్తూన్నది. ఇంతేకాక పాము పట్టుకొని గోడ దాటినావు! ఇదంతా భ్రమ అనుకొన్నాను. ఇదే భ్రమ ఐతే ఇక భ్రమ ఎటువంటిది? ఏమి ధైర్యము! ఏమి తెగువ!...నీచిత్తవృత్తి చూస్తే నాకేమీ తోలుపోలేదు.

బిల్వ—ఇంతే!

పురుషశరీరంబు- బుద్బుదము చూడ
నీటను పెరుగును-నీటనే కుళ్లు
కుక్కలు నక్కలూ-గొరికి పీకెడును,
అనలానభస్మమై-యనిలాన నెగయు,
ఇదె నాతి, దానికి-నీగతియె యబ్బు;
సర్వసృష్టియు జూడ క్షణభంగురంబు.
అక్కటా!—ఎవరికై ప్రాణంబు లిడుచుంటి నేనె
వ్వరికినై మూశవ-పరిరంభణంబు?
కాగిలించితి బిగ్గ-గాలి నే నయ్యయొ
ఇది యువ్యూ? లేక ఇది ఛాయ యే మొ!
మిథ్య సమస్తంబు! మిథ్యయే! మిథ్య!
నిబిడాంధకారంబు నీక్షించుచుంటి.
ఎవరివాడను నేను? ఎయ్యది నాది?
ఇట్టి తాపము నైన-నేల నేనిట్లు?
ఛాయామహావాయు-సౌధసౌధముల
తోచక నేనిట్లు-తోవ దొక్కితిని.
ఎవడొకో నావాడు? ఎయ్యది నాది?
కానరా వదియేల? కడగి యెవ్వరైన
ఆర్చిన నాజ్వాల- నసువు లర్పింతు.
హేయంబు సంసార-మిది చివుకుకర్ర!
ఆనుకొనుటకు ప్రేమ-కాధారమేది?
ఏడ ప్రేమసుధాబ్ధి-ఏడ దోచదుగ;

ప్రాణప్రవాహిని-పడుచోటు గాన.
బుట్టినదాదియూ-పొడగాంచనైతి
నాత్మీయమనదగు-నర్థ మొక్కటియు.
ఏడబోవుదు నేను? నెయ్యెడ గాంతు?
గాఢాంధకారంబు-గనరాదు దారి
ఛవిజూపు నెవ్వాడు-ఛాయ విరియగను?
ఆత్మీయుడగువాని-నరయ బోవుదును
లోకమంతా తిరిగి-కేక వేయుచును.
(పిచ్చిది పాడుతూ వచ్చును)
(తోడిరాగము..."పట్టువిడువబోడు" వరుస)
పట్టువిడిచిపోడు-నా చెయి ॥ప॥
ఎట్టులనేగిన నావెనక్కె నె పడు
కొట్టితిట్టినను,కొందల మొందడు ॥ప॥
సంతస మొంద నే-చింతనుతొలగును,
చింతించిన నే - చింతనుగూలును;
ఎంతయాదరము కలదొకొయనిపరీ-
క్షింతును నాదగురత్నమల్లదిగో ॥ప॥
సత్యాసత్యములను బోధించు,
నిత్యానిత్యములను చూపించు;
అత్యాదరమున నెదప్రేమించు,
భృత్యకోటికిని ముక్తినొసంగును ॥ప॥
చింతా—అహా! ఏమి మధురగానము!

బిల్వ—నావా రెవ్వరూ లేరా? ఉన్నారు, లేకేమి? అంధకారమున నరయలేకున్నాను. ఉన్నారు, నాదగ్గరే ఉన్నారు. లేకుంటే, దుర్వారతరంగిణీమధ్యమున శవమును జారవిడిచిన దెవరు? ఘోరశవహ్నియైన కుండలి కరవకుండా నన్ను కాచినవా రెవరు?—నావారు లేరని అన్నవా రెవరు? ఇపుడు నాతో ఆత్మీయుడను అని చెప్పినవా రెవరు?...నీ వెవడవు? నీరూపమెట్టిది? నీ వతినుందరమూర్తివి! ఒక్కసారి కంటపడవా? పోనీ ఎక్కడ నుందువో చెప్పు...నా ప్రాణాలు పోతూన్నవి...నాదగ్గరనే ఉన్నావు; నే నంధుడను కావున కాంచలేకున్నాను. నాకళ్ళు విప్పేవా రేరీ?...నే నెక్కడికి పోవుదును?...(పోవును)

చింతా—ఎక్కడికో పోతూన్నాడు-విరాగి అయ్యేనా ఏమి? అతనివారు లేనప్పుడు నావారు మాత్ర మున్నారా? చూస్తాను-(పోవును)

దాసి—చిత్రముగా ఉంది వీళ్ళచర్య (పోవును)



మూడో అంకము

మొదటి రంగము- కాదారి.

(సోమగిరి బిల్వమంగళుడూ వత్తురు)

సోమ—నీవు విదేశీయునివలె కనిపిస్తూన్నావు, త్యాగివలె నున్నావు; నీ కాటంకము లేకుంటే నేటిరాత్రి నావెంట వచ్చి నన్ను కృతార్థుని చేయుము.

బిల్వ—అయ్యా, నావా రెవరో చూపగలవా? పోనీ చెప్పగలవా? నా కెక్కడా అట్టివాళ్లు కనబడలేదు.

సోమ—నీవు ప్రేమోన్మాదికగు మహానుభావుడవు. ఇదే నమస్కారము.

బిల్వ—మీరెవరో నే నెరుగను-నే నొక హీన లంపటుడను. నాకు మీరు నమస్కరించరాదు. నేనే నమస్కరిస్తూన్నాను.

చూడనావ్యాదయంబు - శూన్యగేహంబు
ఎవ్వడు నావాడో - యిందు రావచ్చు,
తిమిరపూరము నాదు - దేహపంజరము
ఉండజాలదు ప్రాణ - ముగుభీతికలన
అయ్యయ్యో! భంగంబు - నొందె నాయాశ
మరుభూమినుధ్యాన - మనియుండు నేను.
ఎవడను? నేనిట - కేలవచ్చితిని?
ఛీ! ఏల నీయుదాసీనత గల్గె?
ఏది మేలొనగూర్చు - నీప్రాణములకు?
ఏదియో ప్రేమాబ్ధి - యెచటుండునదియెయో?
కోరుచుందును ప్రేమ - కొమరొప్పజూప
ధన్యాత్మ చెప్పవే ! ధన్యుండనౌదు.

సోమ—అయ్యా! నీవు ధన్యుడవే. ప్రేమమయియైన రాధ నిన్ను ప్రేమపూర్ణునిగా చేసింది. నీకు భగవంతుని యెడ ప్రేమ కుదిరింది.

బిల్వ—అయ్యా! మిమ్ము గురువుగా భావిస్తాను. ప్రేమమయియైన రాధ యంటిరి, ఆమె యెక్కడ నుంది?

సోమ—నేను గురువునా? శ్రీకృష్ణు డొక్కడే అందరికీ గురువు. ఇంకొకరు కారు.

బిల్వ—రాధ ఎవతెయో చెప్పవా?

సోమ—రాధాకృష్ణమూర్తులు నా కగుపడుతూన్నవి. అవే చూడు...ప్రేమ ఎంత గభీరమో ఎవ్వ డెరుగును? ని

వామూర్తి ధ్యేయమును గాంచదలచుకుంటే వాటిని ధ్యానించు-ఆమర్మము గాంచగలవేమో చూడు.

బిల్వ—(ధ్యానించి) ఆహా! సత్యమే. ఇన్నాళ్ళూ నాకగుపడలేదు. ఆహా! ఏమి సుందరమూర్తియుగము! ఈ బొమ్మలు తథ్యమేనా? రాధాకృష్ణులను మనముగాంచగలమా?

సోమ—దైవకృప లేకుంటే దర్శనము కాదు.

బిల్వ—కృష్ణు డెక్క డుండును?

సోమ—పిలిచి చూడు-అతడే చెప్పును.

బిల్వ—అయ్యా! మీ రెవరు? మృతప్రాయమైన నాహృదయమున ఆశాప్రసార మొదవజేసినారు. గురుదేవా! మీచరణదాసునిగా నన్ననుగ్రహించండి.

సోమ—అట్లనవద్దు. మీకు శ్రీకృష్ణు డాశ్రయ మిచ్చెను! రండి—నావాంఛాఫలసిద్ధి యొనర్చండి.

బిల్వ—మీరొకరు లభించినారు గనుక మిమ్ము విడువజాలను, మీయాన జవదాటను. దగ్ధమవుతూన్న నా హృదయమున ఆశాంకురము నాటినారు. ఆ లత ఫలించ డానికి మీకృపయే జీవనము, రండి పోదాము. . .(పోవుదురు)

———

—• రెండో రంగము •—

(చింతామణి యింటిదగ్గర)

దాసి—అమ్మా, నీ పతని నిజముగా వలచినావు. ఆమాట నేనంటే ''నన్ను తిట్టుతూన్నావు'' అని అంటావు. అన్నము ముట్టవు, పాన మడుగవు. రేయుంబగ ళ్ళదే చింత! నేడు వెళ్ళినవాడు రేపు రాకుండునా? కోపగించి ఎక్కడికి పోగలడు? పదిరోజులు చూడు, వరుగెత్తి వచ్చును. లేకుంటే మరిపదిరోజులు-కాకుంటే ఒక నెల—

చింతా—ఆతడిక రాడే, నేను బాగా ఎరుగుదును. నాకంట పడక యిన్నాళ్లున్నాడు! నన్ను వంచించినాడు. ఇది నిజము.

దాసి—పోనీ, నీవు క్రమక్రమముగా చిక్కిపోతూన్నావు, బెంగచేత కాబోలు? ఊళ్ళో నొకనంపన్నుడు నాకొర కెన్నోసార్లు వచ్చినాడట! నే నాతని లెక్కచేయలేదు. అతడు రెండుమేడలను వ్రాసియిచ్చునట!

చింతా—అయ్యో! నాకోస మాతడు సర్వమూ చెరచుకొన్నాడే! ఇప్పుడు దేశమును కూడా విడిచినా డేమో? ఆతని ఆత్మసంయమము నీ వే మెరుగుదువు?

దాసి—ఇంకా యిల్లుంది, వాకిలుంది. దేశమును త్యజిస్తాడా? పురుషుల స్వభావము నీవెరుగన ట్లుంది.

చింతా—కోపమే అయితే ఇంటివద్దనే నా ఉండును...

అక్కడలేదు-మనుష్యులు విరాగు లవుతా రంటారు. ఆత డాలాగయ్యేనేమో?

దాసి—అట్టివాడు విరాగి కావడ మేలాగు? ఇటు వంటివారిని చాలామందిని నేను చూచినాను. సన్యాస మేమి సామాన్య మనుకొంటివా? ఈసుద్దులు నావద్ద కట్టిపెట్టు.

చింతా—నేటికి నాకళ్ళు విడ్డవి. వలపన్న వట్టి భ్రాంతి అని లోగడ తలుస్తూ ఉంటిని, కాని ఇప్పుడు నిజము తేలింది. వలపు నిజమే! ఒక్కనాడేనా అతనితో మంచిమాట ఆడినానా? ఆతడు పిలువగానే కోపమువచ్చి తలుపువేసి పడక గదిలో పరుంటిని. రాత్రిఅంతా ఆతడు మేడపై నుండెను. నాకు నిద్రాభంగ మవుతుండనే భయముచేత రాత్రి ఒకమా రేనా నన్ను పిలువలేదు. . . నాకంటినుండి రెండు నీటి చుక్కలు జారితే అతడు బాష్పవృష్టి కలిగించేవాడు! అతడు నన్ను బతిమాలినకొద్దీ బెట్టుచేసి కాలితో తన్నితూటిని. . . దానికి తగినశాస్తి నా కివ్వ డయింది.

దాసి—ఈప్రపంచములో ఎవరికి వారేకాని ఒకరి కొకరు కారు. ఆకలిబాధ భరించ నలవికాదు! కోటివేషాలూ కూటికొరకే! పురుషులు అద్దాలవంటివారు, మనము నవ్వితే వాళ్లూ నవ్వుతారు, మనమేడిస్తే వాళ్ళూ ఏడుస్తారు! పాడుపొట్టకోసము పరులను ఆశ్రయించాలి. చేసువ కొచ్చిన వారిని చేత చిక్కించుకోవలెను.

చింతా—అట్లుచేర్చినవాడు మనవారు కావద్దా

అప్పుడే సుఖము చేకూరుతుంది. నాకు నచ్చినవాళ్ళందరినీ అరచేతిలో నుంచుకొన్నాను. సుఖపడవలెనని నా నుదుట వ్రాస్తే అక్కే ఉండి యుందును. ఇక నట్టివాడు నమకూరడు. రాణినై ఉండవలసిన దానను రట్టుపా లైనాను, వేశ్యనై వెగ టుపుట్టించినాను. ఇంక నన్నట్లు మన్నించువా రుండరు.

దాసి—ఎవరూ లేరనకు. అందరికీ ఆహారియే గతి-పరి తాప పడకు.

చింతా—ఆ పరమాత్మ నావంటి నిర్భాగ్యురాలిపై కృపవహించునా? అతడు దయానిధి అనీ ప్రేమనముద్రుడనీ ప్రతీతి, నేను ప్రేమరహితనైన వేశ్యను. నే నెవరినీ ప్రేమించక పోవుటచేత ఒకవేళ నన్నాతడు దయతో చూచినా అది నేను గ్రహించలేను. నాహృదయము ప్రేమశూన్యము...చూడు... నేను మునుపటిలా గున్నానా?...కాలినబొగ్గులాగు కనబడ లేదా? నాకోర్కెలన్నీ నీట కలిసినవి-ఎందరినో మోసగించి నాను, అందుకు ప్రతీకార ముండదా? ఇప్పుడు నావంతు వచ్చింది!...కాని బిల్వమంగళుని నేను వంచించినట్లు నన్నా తడు వంచించలేడు. అతడు నేనే నర్వమని భావిస్తూంటే నే నాతని పాలిటికి కాలసర్ప మైనాను. అతడు ప్రేమార్ద్రహృ దయు డవడముచేత భగవత్కృపాపాత్రుడు కాగల్గెను; నా హృదయమో శుష్కమరుభూమి...ఇందు ప్రేమాసారము కల్గబోదు!

దాసి—ఆ! పుట్టి మున్నిం దంటూన్నావు! ఒకడుపోతే

ఇంకొకడు, విటులకోసము వెతకనక్కరలేదు. నీవే ఆలోచించుకో.

చింతా—సరే కాని పిచ్చిదాని వృత్తాంత మేమైనా తెలిసిందా?

దాసి—తెలియకేమి? అది కలయింటిబిడ్డ, తల్లిదండ్రులుగానీ ఇతరబంధువులుగానీ లేరు. యోగ్యునకే యిచ్చి పెళ్ళిజేసినారు. అల్పకాలముననే పాప మతడు మృతుడయ్యెను, అప్పటినుండీ ఈ మెకు పిచ్చియెత్తింది.

చింతా—ఈ కథ నీ కేలాగు తెలిసింది?

దాసి—నాకు తెలియదా? మావీధిలోనే దానియిల్లు. ఎప్పుడూ అక్కడే తిరుగుతూంటుంది. పడుచువారి కంటపడితే బాధపెట్టుతూంటారు. ఇదిగో, యిక్కడికే వస్తూన్నది.

చింతా—ఈమె సాధారణపు పిచ్చిదికాదు. పరమాత్ముని చేత వంచింపబడినాలాగేయింటినుండి వెడలగొట్టబడ్డది.

(పిచ్చిది వచ్చును)

పిచ్చి—పరమాత్మునికి నాపై దయ లేదని యెంచుతూన్నారా? ఆతని కందరిపైనీ కృపయున్నది. ఏమో నాయెడ మాత్ర మింకా దయరాలేదు, నన్ను మరచినాడేమో? ఎప్పటికైనా ఉద్ధరించితీరును.

చింతా—అమ్మా! నీ వెవతెవు? సాక్షాద్భగదంబవా?

పిచ్చి—ఔనమ్మా, ఆ యభాగ్యురాలను నేనే. అంతటా నీకామెయే కనబడుతూన్నదా?...మాటాడ కూరు

ఓ!...సిగ్గుచేటు...(నోరు నొక్కుకొనును)

చింతా—నీమాటలు విన్న నాఒళ్ళంతా కంపము చెందుతూంది. నీ వెవరే ఫమ్మా?

పిచ్చి—నేను వెర్రివాళ్ళ పిల్లను-నీకూతురిని-నీవే నా వెరితల్లివి-నేనొక వెరిపిల్లని.

చింతా—

పాషాణహృదయమా-పల్లటిలెదేల?
అన్యులకథలకు నడఅవీ వెపుడు
వంచనపాలైతివా!మానసంబ!
వేశ్యవు-నీవేల వేషభూషలను
మరచి ధరించితో మురికివస్త్రంబు?
వేడుకపుట్టెనా వెంగలివి కాగ?
కించుదనమున కిట్లు-వంచింపబడితో?
ఎవ డీసడించె నిన్నిట్టులు తుదిని!
కాయపుమిన్నితి తుచ్ఛ-కాంచనము చేర్ప
ధనమునార్జించి తేధన్యులగోరకు?
పాణమర్పించవు-పరులకెన్నడును
గొత్తధర్మము దీని చిత్తమున నిల్పు.
అన్యు లెక్కడనైన-యాప్తు లయ్యెదరా?
నమ్ముము దీనిని న్యాయమియ్యదియె.
కడచినదివసము-ల్లానంగరావు
వెలుగుపోకుండగనె-వెతకుగొనవలెను.

అమ్మా,నీవు వెర్రితల్లివా?

పిచ్చి—అవును-నాకు జాల మవుతూంది-సెలవిమ్మా పోతాను.

చింతా—నీవు నాకూతురి నంటివే!ఉండు నానగలు నీకిస్తాను.

పిచ్చి—తే-నాకు నగలన్నీ పెట్టవూ?

చింతా—(ఇయ్యా బోవును-పిచ్చిది పారిపోవును)

దాసి—పారిపోయింది!

చింతా—పోనిమ్మా-మన మింటికి పోదాము రా—(పోవును)

దాసి—ఈమెకుకూడా పిచ్చి పట్టినట్లుంది.

(సాధువు వచ్చును)

సాధు—దాసీమణీ!

దాసి—ఏమంటావు?నాకు తల నొస్తూన్నది.

సాధు—ప్రేమోదంతము వినడానికిది సమయమా?

దాసి—సామ్మా తెస్తే సాద వింటాను.

సాధు—అది లేదు,శుద్ధ విష్ణుప్రేమయే-గళమందు వనమాల—

దాసి—ఆగాగు-(స్వ)వీడికి చిన్నవని కల్పిస్తాను.—నాయజమాను రాలికి మతిపోయింది-కనబడ్డవారి కందరికీ కానులిస్తూన్నది. వీడిమూలాన ఏమైనా రాబట్టెదను. నన్యానులను చాలాసత్కరిస్తుంది. (ప్రకా) నీకృష్ణప్రేమను

చింతామణి కుపదేశించకూడదా?

సాధు—ఉపదేశించగలను, కాని నీ కుపదేశించవలెనని నాకోర్కె.

దాసి—అదినేనెరుగుదును. చింతామణిని చేరిపొమ్ము. ఈవేషముతో కాదు, పిచ్చివాని వేషము వెయ్యవలెను—నా యజమాని వృత్తాంతము నీవెరిగినదే-కావలసిన సన్నాహము కావించెదను. ఆదాయములో ఎనిమిదోవాటా నీ పుంచుకో, తక్కినది నాది.

సాధు—నీమాటకానీ-తరువాత నీకు క్రమము ఉపదేశిస్తాను. అప్పు డంతా నీదే!

దాసి—ఇంకేమైనా చెప్పవలసిం దుందా?

సాధు—లేదు.

దాసి—నీవార్జించిందంతా నాకిస్తావా?

సాధు—సొమ్మేనా? నాపాణాలే నీవి.

దాసి—నే నొకదగ్గర నుంటాను, నీ వింకోచోటుండు. నియింట్లోకుండలుతప్ప ఇంకేమీ ఉండరాదు, నీబట్టలపెట్టె నాయింట్లో నుండనీ; నీకూ నాకూ పొసగకుంటే కట్టుగుడ్డలతో నీవు బయటికి పోవలెను, నావద్ద నీకు దాపరిక ముండరాదు.

సాధు—అలాగే కానీ.

దాసి—సాయంత్రము నీవువస్తే చింతామణిద్రవ్యము సేకరించే మార్గము చెపుతాను-చింకిగుడ్డలతో పిచ్చివాని లాగు రా- (లోపలనుండి "దాసీ" అనిపిలుపు) ఇదిగో వస్తూ

న్నాను.నాకు పనిఉన్నది. సాయంత్రము తప్పక రా (పోవును)

(బిచ్చగాడు వచ్చును)

బిచ్చ—ఏమయింది?

సాధు—అవుట కేముంది? సాయంత్రము రావలెను.

బిచ్చ—ఏమన్నది?

సాధు—నీవు చెప్పినట్లు రొక్కము పట్టుకొని రమ్మంది.

బిచ్చ—సరిసరి-ఇక సాయంత్రము రావడ మెందుకు?

సాధు—ఇంకోసారి యత్నించి చూస్తాను.

బిచ్చ—ఆఁ. నాదగ్గర దాచుతూన్నావు, సరిగా చెప్పలేదు. నేను చూస్తున్నాను చాలానేపు గుసగుసలాడి నారే?

సాధు—ఇంకేమీ లేదు, ముడిమా టంతే! నావెంట నస్తే నీకూ తెలిసియుండును. పోదాము రా.

బిచ్చ—తెలిసింది-ఏదో వంకపెట్టి నాకళ్ళలో దుమ్ము కొట్టవలెనని నీయూహా! నేను లేకపోవడము నీకు మంచిదేగా? సరే-నడువు, నావం తెగవేయడానికే ఈయె త్తెత్తినావు.

సాధు—నే నాలాటివాడిని కాను...ఈ సాయంత్రము నీ కగుపడను-ఎక్కడికో ఎందుకో పోతాను...(పోవును)

బిచ్చ—మంచిది-వీనివెంట యుందును.

(పిచ్చిది వచ్చును)

పిచ్చిదాని కీనగ లెక్కడివి?...ఇవి చింతామణి నగలులా గున్నవి. తెలివిమాలిన దీనికి నగలెందుకో?

పిచ్చి—నీవేనా నవనీత-చోరుడవైన గోపాలు (నగచూపి) ఇవి నీకు కావలెనా!...పీటితో ఆడుకో హాయిగా! (కొన్నిచ్చును.)

బిచ్చ—ఇది సి-ఐ-డి లోది కాదు గదా!...ఎవరి కంటాపడలేదు-పీటితో నే నాశ్రమము నిర్మించుకో వచ్చును.

—• మూడో రంగము •—

(సోమగిరి శిష్యుడున్నూ వత్తురు)

సోమ—నేడే గోకులబృందావనానికి పోదాము.

శిష్య—మీరు చూడదలచిన మహాపురుషు డేడి స్వామీ?

సోమ—నే నతని దర్శించినాను-నీవు చూడలేదా?

శిష్య—నా కాభాగ్యమబ్బలేదు.

సోమ—బిల్వమంగళుని నీవు చూడనే లేదా?

శిష్య—ఏమీ!ఒక లంపటుని చూడడానికా మీరింత దూరము వచ్చినారు! వేశ్యమూలాన నతడు విరాగి అయి నాడు-ఈదశ ఎన్నా ళ్ళుండునో తెలియదు.

సోమ—

కాంతయుకనకము గన నొకమాయయె,
ఇటునటు లీడ్చెడు నీ జీవంబుల;
విషమబంధముల-విడివడిజాలక

మోహముగ్ధులిల-మూల్గుతునుందురు.
కనకకామినులకాంక్ష బోవిడిచి
నిరంజనుండై నెగడెడు మనుజుని
సకలదిశాసంచారము చేసియు
నెరిగింపుము నీ వెక్కడ గననగు.
కామరహితమగు ప్రేమగన్పరచి
వేశ్యనుగొలువగ వెంగలియౌనా!
ఆశాశూన్యుడు స్వార్థవిహీనుడు
బిల్వమంగళుడు విజ్ఞుడు కాడె!
అర్థంబు కామంబు సరయు నిష్ఫలము—
తుచ్ఛంబులగు నివిచొచ్చిన మనసు
ఆయతంబగుప్రేమ కాధారమౌనా!
ప్రేమమత్తుండగు ప్రేయసుం డెపుడు
చిత్తంబు నీశ్వరాయత్తంబు చేసి
సంసారజలధిని సంచరించెడును.
నిన్నంగతత్వంబు నిష్ఠురనిష్ఠ
వావిరియగు వెర్రి వైరాగ్యమెపుడు
ఏకత్వమునుబొందు నీశుతత్వమున.
శిష్యా— సంశయచ్ఛేదంబు సరగచేయుగను
కృపచూపి చెప్పు డీకృపణు డీతండు
ఎట్లు మహాత్ముడై నెగడుచున్నాడు!
కామార్థములవీడి ఘను లెల్లయెడల

సన్యాసులై లోక సంచరించెదరు,
గౌరవింపరువారి గాని మీ రితని
పెద్దజేయుట చూడ పెరిగె నుత్కంఠ.

సోమ—

ఎరుగవు వత్స నీ వెరుగనేలేవు
ఆశ్చర్యజనకమీ నా మాయలీల-
ధనమునై కొందరు ధరియింత్రు జడలు,
కొందరు తిరుగను కులటలవెంట;
సన్యాసివేషంబు చాన గికురించు
జడలపొడవునబట్టి జగుగు గౌరవము.
అష్టసిద్ధుల నెవ్వ డాసించు నేను!
నిర్హేతుకపుభక్తి నెరయు విరళముగ.
ఆకతాయ యటంచు ననబోకు మతని
ప్రాణమర్పించె నీశ్వరపాదములకు.
మానంబు దుఃఖ మవమానంబు సుఖము
వీడి గాంచునతండు వెన్నునివదము,
వ్రజకిశోరునియందు వరలు నాప్రేమ
అన్యసామాన్యమా అరసిచూడంగ?
కాగలించెను శవము కాంతకై యతను,
గోడతాచును బట్టి గోడ లంఘించె!
చేయజాలదు దేని శ్రీరమణుకొరకు!
చిన్నికృష్ణునియందె చిత్తమున్నిలువు.

శిష్య—గురువర్యా! అతనిచరిత మంతా అగమ్య గోచరము, సాధుజనదర్శనాభిలాషచేత మీరు వారణాసి విడుచునప్పటికి ఇతడు వేశ్యాలంపటుడే! దానిచేత తిరస్కరింపబడి వైరాగ్య మవలంబించి ఎంతో కాల మింకాకాలేదు. ఈత డింతకాల మిట్లుండునో సెలవియ్యగలరా మీరు?

సోమ—

భావి గోచరమవునె భావింప మనకు?
సర్వశక్తుడొకండె । సర్వజ్ఞు డగును.
ప్రాణికోటి కపూర్వ । బంధంబు చెలగును
నిఖిలేశ్వరుని । దివ్యనీమమునను;
నరకుచేయక మాటి । సంద్రంబులన్నియు
ప్రతిప్రాణియును తన । బంధు నరయు
సంధాన మొనరించు । సర్వశక్తుడు తాను,
ఇంద్రియంబులకెల్ల । నిది గోచరంబు;
మతము, యుక్తియు, నభి । మానంబు మొదలు
భావప్రపంచంబు । భ్రాంతమగు నిందు;
సుఖము మిథ్యనె యెపుడు । సూచించుచుండు,
దుఃఖమగ్గున కెందు । దోచు సత్యంబు
బందుగులెవరొకో । పరులెవ్వరొక్కొ;
ఈశునికృపచేత । నెరిగితినినేను.
స్వార్థశూన్యప్రాణి । పల్కు సత్యంబని
పలుమారునామది । ప్రత్యయము కుదిగె

వంగదేశపుసాధు । సంగతిమహిమ.
వంగదేశపుసాధు । సాంగత్యగరిమ
భరతఖండమునిద్య । భావిసౌఖ్యంబు, పరలోకసుఖము
ననుభవించుట చూవె । అచిరకాలమున;
తథ్యమో మిథ్యయో । చాని నారయుము.
శిష్య—అతనిగురువులు మీర । లతడు శిష్యుండు
శిష్యుని తా పెద్ద । చేయునే గురువు?
సోమ—ఎవ్వాడు గురు విల । నెవ్వాడుశిష్య
డాశివుడు కేశవుడు । ననోన్యగురులు,
ననోన్యమును శిష్య । లగుదురు కుద్ర!
శిష్య—నరిపోయె గురుశిష్య । సాంప్రదాయంబు!
సోమ—సంసారమున పొడము । సందేహచయము,
ఇంద్రియము లనజాల । విదమిత్థమనుచు;
ఒనర్చి గొప్పతర్కము ల్మహోర్వి తార్కికోత్తముల్
అహో మహేశు జేతురే స దా ఽమూనసిద్ధునిన్
తెగించి లేదు దేవుడే అనే! కుతర్కవాదికిన్
ప్రమాణ జాల మెట్లు కల్గ ప్రత్యయంబు జేసెడుఁ.
సందేహతిమిరంబు । జనియించునేని,
తరుగనిపాతర । తర్కవాదంబు.
జ్ఞానసాధకు డీశు । గానగా లేడు
ఈశలుబ్ధుడెవాని । నెరుగంగలాలు;
వ్యాకులం బైనట్టి । భక్తునిహృదయ

మెరుగంగజాలునా । యీశునిక్కవము.
సదయుండైభక్తునకు । సర్వేశ్వరుండె
ఒందగోరినరత్న । మొడివడచేయు.
ఆకస్మికంబుగా । నరుదెంచిగురువు
ఉపదేశమొనరింప । నూడు సందియము.
చిత్తనైర్మల్యమున । చిగురొత్తు నాశ
ఈశునివాక్యమని । యెన్ని నిమిత్త
గురుపును మన్నించు । నురుభక్తితోడ—
ప్రత్యయంబున పొడము । ప్రాణికి లాభ
మీశ్వరుడే కర్త । యెందునకైన,
మానవుండు నిమిత్త । మాత్రుడుసుమ్ము.
విశ్వాసముదయించు । విశ్వేశుకృపను.
వాగ్రూపమునబ్రహ్మ । వరలుచున్నాడు,
దాసినెరిగినవాడె । తత్వజ్ఞుడగును.
బిల్వమంగళుడట్టి । విజ్ఞుండుగాన
సతడు గురువగు నాకు । సతనిశిష్యుడను
ప్రేయసుడాత డే । ప్రేమహీనుండ
ఎప్పుడుపొడమునో । ప్రేమ నామదిని!
వత్సనోవుదమింక । వానివెదకుచును...(పోదురు)

(బిల్వమంగళుడు వచ్చును)

బిల్వ—చిత్తమా, తత్తరపడకు స్థిరముగా నుండు...
నీచపలత్వము విడువవా? పో మ్మెంతదూరము పోదువో...

జిహ్వా! నీవు హరిభజన మొనర్చుతూండు. (కళ్లుమూయును)

(అహల్యా, దాసియువత్తురు)

దాసి—అమ్మా! ఇత డొక ఉచ్చిష్టభోజి.

అహ—ఆలాగనకు. సాధువులా గున్నాడే-చూడు—జపము చేస్తున్నాడు.

దాసి—ఈతని కున్నాడ మమ్మా! చూపుతా నుండు. ఓరి పిచ్చివాడా! అన్నము తింటావా?

బిల్వ—ఓహో! స్వర్గానికివెళ్లినా నవతిపోకేలన్నట్లు ఇక్కడికి వచ్చినా ఏకాంతమైన చోటు లేదాయెనే?

(అహల్యనుచూచి) కన్నులారా! ఏమి మీపొగరు? మానసమా, ఈమూఢచతురులకు దాసి వవుతూన్నావా? చాల్చాలు, నీబుద్ధి! దృష్టినిమరల్చు.

దాసి—అమ్మా! అదిగో పిచ్చివాడు నిన్నే కాగ్రదృష్టితో చూస్తూన్నాడు. ఇక్కడ మన ముండరాదు-నడువు-వీడికన్నులు చింతనిప్పులలాగు వేపచిగుళ్లవలెనూ ఎర్రవారి నవి... (పోదురు)

బిల్వ—కన్నులారా, నన్నెంతకాలము మీదానునిగా చేయగలరో చూస్తాను- (వారి వెంటనే పోవును)

దాసి—అమ్మాయ్యో! పిచ్చివాడు|మనవెంబే పడ్డాడు. త్వరగానడువు, నాకుభయము వేస్తూన్నది!

అహ—అతనిచూను మనకెందుకు? మనదారిని మనము పోదాము. (పోవుదురు)

బిల్వ—నయనమా, మూరసే । నాపతి వీవె,
తలుపులుతీయు । దాతస్కరుడు దూర
కలవరపడతావు । కనుట్కై సుఖము;
ఆశాపరంపర । నాశమొందెదునా?
వేషధారివటంచు । వేడబముకుప్ప!
తెలివిమాలిన మనసు । తెలియుమి నీకు
ఇంగితమెరుగంగనీ । నిచ్చెపెత్తనము
కాలసర్పమవని । కనజాల దయ్యో!
కాటువేసినవెంట । గ్రాలు లోభాగ్ని
జ్వాల మూనసవీధి । వ్యాకులము చేయ
మక్కువ మానసం । బక్కునజేర్చి
ఎంతనీవుతిరస్క- । రించుచునున్న,
శిరసావహించును । చిరసంగి వనుచు,
కోరినయర్థంబు । కూర్చునునీకు
సంస్కారమొల్లదు । సంసర్గమహిమ
చిత్తనైర్మల్యంబు । చేకురదు గాన
ఈశ్వరభక్తికి । నిర వెట్టా లబ్బు?
"చెరచు వనమెల్ల తా । చెడినట్టి కోతి"
అనువాక్య మన్వర్థ । మయ్యో నీపట్ల
మానసమ వీడుదే । మానుషత్వంబు?
నిన్నన్న పనియేమి! । నేనె యీబరిని!
నడుచుచుందువు నీవు । నయనంబువెన్క-

—• నాలుగో రంగము •—

(చింతామణి యింటిముందుఁ బొదలో బిచ్చగాడు
బైట దాసి సాధువునూ్న ప్రవేశము.)

దాసి—ఇంట్లోకన్న నిక్కడమేలు. నాల్గువైపులా దారులున్నవి, మనమాట లెవరికీ వినిపించవు.

బిచ్చ—(స్వ) అక్లే యనుకోండి-నే నిక్కడున్నాను.

దాసి—నీవు తిరిగి భద్రాత్మలతో సిద్ధమయినావా? పిచ్చవానిలాగు రమ్మన్నాను కానా?

సాధు—నీతో నొకరహస్యము చెప్పవచ్చినాను.

దాసి—నీ కృష్ణప్రేమ అటుంచి, కర్తవ్య మూహించు. మాయజగానురా లిప్పు డేమీ చూడడములేదు. బీదసాద లెవ్వ రగుపడినా, వారికి కావలసినంత ధన మిస్తూన్నది. నీపూ అడిగిచూడు, నీప్రా ప్త మెట్లుందో.

సాధు—చెట్లంతా పెల్లగించడము శ్రేయము కాదా?

దాసి—అనగా?

సాధు—దేనినీ చూడలే దన్నావే?

దాసి—ఓహో! అంతా ఒక్కసారే హరిస్తా నంటావా? అబ్బో! ఒకటణమైనా యిల్లు విడిచిపోదు. తలుపులన్ని టికీ తాళాలు, సాయంత్రము స్నానానికి పోతుంది. దొంగలాడితే నీకు మంగలము దొరుకునేమో! ఇనుపపెట్టె బద్దలు గొట్టి లొడ్డు లొసుగూ దక్కించుకోగలవా?

సాధు—నాభావము నీకు బోధపడలేదు. అన్నమూ పానమున్నూ అరసి చూచునా?

దాసి—ఆ గోలేలేదు. ఏమి చేయదలచుకొన్నావు?

సాధు—అట్లైతే మరీమేలే.

దాసి—నీళ్ళు నమలక చేయదలచిం దేదో చెప్పు.

సాధు—పాలలో విషము కలిపితే?

దాసి—అమ్మయ్యో! విషమే! విష మెవరు పెట్టు తారు? నాచేతకాదు సుమా! నాపీకమీదికి తేవలెనని నీ యూహా!

సాధు—ఆలాగు కాదు. రాత్రి నదిలో స్నానముచేసి వచ్చును కదా! వంట చేయడము నీవే, ఆమె పిచ్చిది, అసలే తెలుసుకోలేదు; పాలలో కలిపిపెట్టి నీదారి నీవు పట్టు.

దాసి—నీ కనడము సులభమే, నాఒళ్ళు ఒడకు తూంది, ఆపని నాచేతకాదు. నాకు విషము దొరకడ మెలాగు?

పెట్టినప్పు డెవరికంటనైనా పడితే నన్ను రక్షించేవా రెవరు? నా వల్లకాదు. సుమా.

సాధు—పిచ్చియెత్తినవాళ్ళు చచ్చుట మేలుకాదా?

దాసి—నీ వెంతచెప్పినా సరే, ఆపని నావల్లకాదు.

(పిచ్చిది వచ్చును)

సాధు—(పొట్లముతీసి) ఇదిగోమందు, తీసుకొనిపోయి పాలలో కలుపు. ప్రాణము పోగానే పూడ్చివేతాము.

దాసి—నీకి దెక్కడిది?

సాధు—ఇదెప్పుడూ నాదగ్గర నుంటుంది. నా కను తుణమూ చావవలెననే యుంది, కాని నీమీాద్రిపేమచేత నిట్లు జీవించియున్నాను. నీవు చిక్కకుంటే చావడము నిశ్చయము!

దాసి—ఈపని నాపల్ల కాదు. వంటింట పాలున్నవి, నీ చిత్తమువచ్చినట్లు చేయవచ్చును—సేనింట్లో ఉండను-అంతా నీవే చక్కచేయుము.

సాధు—నే నొక్కడనే పాత్రగలనా?

దాసి—వదుచుపాడవు పాత్రలేవా? నాచేతకాదు సుమా! ఆమా టంటేనే నాకడలు.

సాధు—నీకేమి భయమూ? రహస్యమైన చోటు చూపితే మిగిలింది నేనే సర్దుకొంటాను.

దాసి—ఆమె సర్వస్వమూ నాచేతిలో నుంది-మంచి వాళ్ళ దొకటే మాట-ఏమి జరుగుతూంటుందో చూస్తాను.

సాధు—అదీ మాట! (పిచ్చిది పోవును)

దాసి—చెప్పే దొకటి, చేసే దొకటి నాచేతకాదు.

బిచ్చ—అబ్బా! ఈదుర్మార్గు డెంతచేయ గలచినాడు! తలవ్రాత ఎట్లుంటే అట్లు తప్పకుండా జరుగును. అదే ఆమె వస్తూన్నది, అంతాఆమెతో చెప్పుతాను. ఈ పిచ్చిదికూడా వచ్చిందే:...పాపముచేసిన ప్రాణము క్షోభిస్తుంది - పాప మమాయికురాలి నెంత చేయుదలచినారు పీరిద్దరు! ఆమి యెవ

రేమిచ్చిగా తింటుంది. అందరూ మంచివారనే యెంచుతూంది. (చింతామణి వచ్చును)

చింతా.—సూర్యుడస్తమించినాడు, మరల రాత్రి అయింది; ధనలుబ్ధులెవరైనా నన్ను చంపితే నా కిహమూ పరమూ కూడా చెడుతుంది-మనమా, ధనము సార్జించడమునకే కదా లోకుల మానసములందు వ్యధ పట్టిస్తూన్నావు, అట్టి వారు నిద్రకి సెల విచ్చివలెనుకదా?...బిల్వమంగళుడున్నంత కాలమూ ఈయాపాతకోపనే లేదు. అయ్యో! మానసమా, అతనిప్రేమ నొకనాడైనా రుచి చూచినావా? హీనమగు వేశ్య మానస మవు-సీతల్లి నిన్నిందు ప్రవేశింపచేసింది-ఈ జన్మ మధ్యాన నీవా డనగగినవా డొక్కడైనా ఘటించినాడా? ఏ రూపొద్ధత్యము బిల్వమంగళుని మన్మథుల భేదింపగల్గెనో ఆరూపమే ప్రకృతమున నీకు అమితాపకారి యైంది. ఎందరి నెంతతొభపెట్టి యుంటివో ఆలోచించుకో. నిరాశ్రయివగు నీచక్కమున ఎవరైనా కత్తితో పొడుస్తే ఏమిచేయగలవు? తుదకు నీగతి యింతకు వచ్చిందా? నీకు మృత్యువు తప్పదని ఎప్పుడైనా భావించినావా? అట్టి దిన మెప్పుడు వచ్చునో ఇప్పుడైనా ఎరుగుదువా? నీ కెవరు దిక్కు? ఎక్కడికి పోయెదవు? మహాపాతకివైన ని న్నుద్ధరించువా రెవరు?...పోతాను... బిల్వమంగళుని దగ్గరికే పోతాను! అతడు సాధుసంపన్నుడు, నన్ను క్షమించడు...నా కామున్మీకసుఖోపాయము తప్పక ఎరిగించువాడు..నేనొంటిగా...అబలను...ఎట్లు? పోగలను?

అతని నెక్కడ వెతకుదును? ఈ చింతామణి నాకు శత్రువైనదే!

(పిచ్చివి వచ్చును)

పిచ్చి—అమ్మా! అమ్మా! నేను నిన్ను చూస్తూనే ఉన్నాను. అదిగో...నక్క లీడుస్తూతింటూన్నవి-చూడు, చూడు-నేనూ కడుపునిండా తిన్నాగు-పళ్ళు క్రిములు పట్టులూ అన్నీ అలాగే తింటూన్నవి...అదే-అదే-చూడు.

చింతా—మాయింటికి వస్తావా?

పిచ్చి—రాను-ఇక నింటికి రాను- అత డక్కడ లేడు-నీ అల్లుడు...వెర్రివాడు. ఇంట్లో లేడు...శ్మశానములో ఉన్నాడు! ఇక నింటికి రాను-అదంతా చూస్తాను!

చింతా—నిజమే-ఇంటికి పోవడమన్న భయమును వేస్తూంది.

పిచ్చి—అమ్మా!విషము, విషము-పగవాడూ ఆడదీ ఆలోచించుకున్నారు సముద్రమధనము చూడబోయినారు-విషము...విషము-నీవు నాపెంట రా. విషము తాగలేవు! సంసారసముద్రమథనం చేస్తే విషము వెలువడుతుంది. హరుడూ గౌరీ చూడబోయినారు. ఎరుగుదువా?

బిల్వ—ఓహో! ఇది వెర్రిది కాదు-దీనిమాటలన్నీ నిజము. (పిచ్చిదానితో) నీ వెవర్తే వమ్మా? (చింతామణితో) ఈమెమాటలు నిజము సుమా! ఈమె ఎవ రయినా మహాత్మురాలు.

పిచ్చి—మరపించి విడిచె నా ♦ మగడు ప్రాణములు,
వేసరితి జగమంత ♦ పెరిత్తి తిరిగి,
ఎట్టనైన నాకంట ♦ నెవ్వడు పడడు,
వీడ నున్నాడో నా ♦ కెరిగింతు రెవరు?
చీకటిపడుచోటు ♦ నాకడే యిల్లు,
శ్యామలమేదిని ♦ శయ్యయగు నాకు,
ఆకస మగు నాకు ♦ నాచ్ఛాదనంబు,
నుర్వినైనను నేను ♦ మరణింప బోను—
అతనిమనసున నెట్టి ♦ యాశ లుండెనొకో?

చింతా—ఎవ్వడు నీభర్త ♦ ఎలనాగ చెపుమ

పిచ్చి—ఐదుగురుపతులు నా ♦ కిష్టాప్తి విసవె:
శివుడు, కృష్ణుడు, కాళి ♦ శివ కాదు కాదు,
మగడొక్కడే నాకు ♦ మగనాలి సమ్మ
అల్లడుగొ నామనం ♦ డదిగొ నాభర్త
అన్యులెవ్వరు కారు ♦ అతివగో నేను
అతనికి దాసిని ♦ అన్యులకు కాను-
వేణునాదము చేయు ♦ విశ్వేశు డతడుగొ.
నాకు సిగ్గౌతూంది-ఇక్క- డుండలేను, విషము విషము,
విషము-పరుగెత్తి నా వెంట రా!

బిచ్చ—అన్ని సంగతులూ తెలుసును, ఇదేటి పిచ్చి! (చింతామణితో) ఈమె పిచ్చి దనుకోకు, నిజమే చెప్పింది; ఈపాదలోనుండి నేనంతా గనిపెట్టుతూన్నాను. ఆ నాడు నా

వెంటవచ్చిన సాధువుతో నీదాసి నీకు పిచ్చిపట్టిందని చెప్పింది, వారిద్దరూ దుస్తంత్రము పన్నినారు; నేడు పాలలోకలిపి నీకు విషము పెట్టడానికీ, ప్రాణాలు పోగానే పాతిపెట్టడానికీ నిశ్చయించుకొన్నారు.

చింతా—విషమూ! ఆమూలమూ తెలిసింది. దాసి మాట తలుచుకొంటే దడ పుట్టుతూన్నది—

పాడుచిత్తమ నీవు, పరికించి చూడు
ఈధనము రూపు ని, న్నెంతకు తెచ్చే!
ఇల్లు జాతియు చేసె, సింత ద్రోహంబు.
పిచ్చి—నవి కావు హేతువు, లట్లనబోకు
లోభనీయము ధనము, లోకంబులోన
చెట్టుక్రింద నసింతు, శ్రీహరినేని
కోరనేదియు; కడకి, కూతు రొకనాడు
ముద్దులుగారా నా, వద్దకు రంగ
పోవమ్మ వేగమే, పొమ్మంచు నామె
పోనాడితిని మించు, బోడిరో రమ్మో
ఇంటిలో నుండక, జంట పోవుదము.

చింతా—విషమయము సంసృతి, వెగటు పుట్టించు
విడువజాలనిప్రాణి, వెంగలియె కాడె.
మందేహంతో దాసి, సందసుక వలచి
మత్తుచెందెను కాన, చిత్త మీనాడు
మెలకువజెందె నో, మెలత బోధింప,

జోకపుట్టెను మది ♦ జోడు దొరకగను,
వెర్రిదానా, నిన్ను ♦ విడువంగజాల;
రావమ్మ నమ్మినిని ♦ రా ముద్దుగుమ్మ,
నీతోడ నుందును ♦ నీనీడ వోలె
అమ్మ నినుచూడ నా ♦ కాశ పొడమినది
కారణం బరసిన ♦ గానంగరాదు,
ధైర్యంబు చిక్కె నీ ♦ దరి జేరుకతన,
కోర్కెలు నాయవి ♦ కొనసాగగలవు.
నీవుచెప్పినదంత ♦ నిక్కమే తల్లి!
కంకిళ్ళోడనె తన ♦ కడుపు నిండంగ
నింగికి విహగంబు ♦ నీల్గుచుపోయి
కొనితెచ్చుకొను గద ♦ నీ యాపదలు.
వీడి సర్వంబు నీ ♦ వెంటవచ్చెదను,
అభయమిచ్చితిగాన ♦ నాశ్రయము దొరకె,
ఎట గొనిపోదువో-యో ప్రభువు మీవ.

పిచ్చి—యమునాతీరమునకు పదమునకు కమ్మ్ల.
చింతా—పడుపు-పోదాము (తాళముచేతులు పార వేయును)
పిచ్చి—చాని నాకిమ్మ్ల.
చింతా—తీసుకో...(ఎత్తి ఇచ్చును)
పిచ్చి—నీవు తీసుకో...(బిచ్చగాని కిచ్చును)
బిచ్చ—అయ్యా! సర్వస్వమూ విడిచి చింతామణి

పోతూన్నదా? ఇక నేనెవ్వరిని కామకొని యుందును? నేను కూడా వారివెంటనే పోతాను. (తాళము చెవులు పారవైచి) ఇంత కూటికున్న పోలీసువారు నన్నేమిచేయుదురో? ఇప్పుడేమి చేయగల్గినారు! నా నడుటిరాత ఎట్లుంటే అట్లు జరుగుతుంది. వీరు కొశాటనము చేస్తారు. హరిభజనమే వారికుభయతారకము. లోభము నెవ్వడాపుకొనగలడు? జగదంబ దుర్గయే దిక్కు! ఈచింతామణి మృత్యువు నోటినుండి బైట పడింది కదా? నే నీపోలీసువారినుండి తప్పించుకోలేనా?... (పోవును)

—• ఐదో రంగము •—

(వర్తకుని ద్వారము చెంత బిల్వమంగళుడు)

వర్త—అయ్యా, మీరెవరు?

బిల్వ—నేను బాటసారిని, నిలువ నీడ అడుగ వచ్చినాను.

వర్త—మీకీదశ పట్టిందేమి! మీవాసస్థలమేది!

బిల్వ—ఎక్కడుంటే అదే నాయిల్లు.

వర్త—గృహస్థాశ్రమము విడిచినారా!

బిల్వ—లేదు.

వర్త—నేడు నా ఆతిథ్యము స్వీకరింతురా!

బిల్వ—అందుకే ఇటు వచ్చినాను.

వర్త—మాఅదృష్టము! దయచెయ్యండి.

బిల్వ—నాకొక కోర్కె కలదు.

వర్త—సెల విన్వండి.

బిల్వ—ముందు నావృత్తాంతము వినుము.

వర్త—మీ రెట్టివారైన నేమి?

బిల్వ—అట్లుకాదు. నేనొక లంపటుడను. వేశ్య మూలమున సంసారభ్రష్టుడ నైనాను.

వర్త—అభ్యాగతులు కావున మాకు విఘ్నస్వరూపులు. దయచేసి లోపలికి రండి.

బిల్వ—నాకోరిక నెరవేర్చెదవా?

వర్త—అదేదో సెల విన్వండి.

బిల్వ—నారులమిన్న నీ । జవమోహనాంగి
అజ్ఞాకరముచెంత । హరియించె మదిని
వాలుచూపులు మోహ । వార్ధి బడదోసె
ఓర్వంగజాల నీ । యీ వ్యాసలంబు
పాపివిహాసన మెంత । బండయో కాని
పూర్వసంస్కారంబు । పోకుండుకతన
నెంత వారించినా । పంతమును విడక
కొని తమి నీకాంక్ష । నోరు వీక్షింప.
కాననే వచ్చితిని । కాంక్ష మది మెచ్చి
సతిథినత్కారప । రాయణుడ వైన
ఏకాంతమున నొసగు । మాకాంత నాకు.

విలువగల వసనంబు । తులలేని నగలు,
వాసన వస్తువుల్ । వలపు చేష్టలును,
అనురాగపూరితం । బగు మానసంబు,
గలుగఁగజేసి । నాకడ కంపు నేడు.
వ్యక్తపరిచితి పాప । సక్తమగు కోర్కె;
నెరవేర్పవేడెద । నెయ్యంబు మీర;
కాము నిర్బంధమిది । కాంచు మర్భకుడ,
నీయలేనన్న చో । నేగెద నిపుడె.

వ ర్త—(స్వ) విశ్వేశ్వరా! ఎట్టి । విషమసంకటము
దాపురించితి? వేది । దారి గనరాదు.
లేదన్న నీ యతిథి । లేచిపోయెడును,
ఎరుగంగజాల నిత । డే మహాత్ముండొ,
తలముమీరిన యిట్టి । ఛల మేలపన్నె?
విముఖుఁజేయ విధి । విహితంబు కాదు,
సడల నిత్తునె అతిథి । సత్కారధర్మ;
మదికదా గృహమేధి । కధికధర్మంబు!
ధనము దారను వీడి । ధర్మరక్షణము
చేయంగ సిద్ధించు । శ్రేష్ఠమగు గతులు.
కాంతయెవ్వతె నాకు? । కనక మెట్టిదియొ?
ఋణము చెల్లిన విదప । గణనకు రావు;
ధర్మమే ముక్తికా । ధారంబు గాన,
వేడ్కతో రక్షింతు । వీటిని విడిచి.

(ప్రకా) వింటిని రమ్ములు । క్కంటి కెనయూదు,
వీరీతి నన్నుప । రీక్షచేయుదువె?
కొమ్మ నాకాంత నీ । కోర్కె తీరంగ
నీకాంతగా చేయి । నిండు తమకమున.
బిల్వ—కంటివా చిత్తమా।కన్నెంత గడుసా,
ఏమి చేయగనెంచి । తేమి నీవెర్రి!

—। ఆరో రంగము ।—

(అహల్య-దాసి)

అహ—ఇంకోసారి పోయి అతనిని మంచిమాటలతో సమాధానపరిచి తీసుకొని రా. అతని కేదికావలెనంటే అదే భుజించనీ.

దాసి—నేను వెళ్లనమ్మా, బెల్లముకొట్టిన రాయి లాగ ఉలుకడు పలుకడు.

అహ—చీకటి పడేలాగుంది-ఒక్కసారి పోయిరా;ఆత డింతవరకు రాలేదనీ భుజించలేదనీ అయ్యగారికి తెలిస్తే, నామొగ మింక చూడరు-వారు వచ్చువేళ కావచ్చింది. పో, పో.

దాసి—మొగము ముడుచుకొని మొద్దులాగ కూర్చున్నాడని మనము చెప్పలేమా? ఆ నిర్భాగ్యు డెక్కడా కనబడడు; పెద్దయింటిపడుచు పుక్కెడు నీరైనా తాగలేదని ఎరుగడా? అసలే పిచ్చిముండాకొడుకు! బిందెడు నీళ్లు నెత్తిమీద పోస్తే మెదడు చల్లబడి మతికుదిరి అప్పుడు తింటాడేమో?

(వర్తకుడు వచ్చును)

వర్త.—దాసీ-నీవు అతిథిని భోజనము కాగానే నావద్దకు తీసుకొని రా.

దాసి.—ఎట్లు రాను! ఆపిచ్చివా డొక్క డున్నాడో!

వర్త.—పిచ్చివా డనకు, అతడు మహానుభావుడు! చండీమండపమందు కూర్చుండును, పోయి తీసుకొని రమ్ము. (అది పోవును)

ప్రేయసీ, నీదగు । వేషభూషలను
గాంచ పులకితమయ్యె । గాత్రంబు చూడు;
ధన్య వీరూపమా । ధారంబు గాగ
నబ్బెను నీకిప్పు । డబ్జాక్షు కొల్వు;
హితము బోధింతు నో । యతివరో వినుము:
సారంబులేనిసం । సారంబులోన
ధర్మమొక్కటె సుమ్ము । తధ్యంబు,దాని
రక్షణచేయుప । రీక్షయు నిలను—
అతికష్టములు మనల । నలమిన గాని
విడువగూడదు ధర్మ । ముడురాజ వదన,
అన్నమాటను నిల్పు । టంత్యధర్మంబు.
అగ్నిసాక్షిగ నిన్ను । నందిన నాడె
అతిథుల నర్చింతు । మని భాసచేసి
గాహస్థ్యపదవిని । కా లూనితిమిగ.
దైవకృప నిన్నటి । దనుక నది జరిగె,

నేడు కానున్నది । చూడు పరీక్ష,
నిల్పుదుమో వ్రతిన । నిల్పజాల మొకో
నీయంచె ఉన్నది । పాయకుము దాని.
దీనుండు హీనుండు । మ్లానవదనుండు
నాకాంక్షతోడ న । న్నడిగెను, "రేయి
నేకాంతమున నొసగు । నీకాంత నాక "ని
ఎంత యాశ్చర్యమో । యింతి కనుగొంటె,
పతినిగోరుట యిమ్ము । సతిని నాకంచు!
ధర్మరక్షణ మనకు । తప్పదు గాన
అతిథికోర్కెను తీర్పు । మతిప్రసన్నతను,
నత్కార్యమున గాదె । సద్గతులు కలుగు!
అహా—హోనాథ, మీరిట్టులాడంగ తగవె!
విపరీత మిటులాడ । వేడ్క పొడమెనొకో!
మానమే భూషణము । మానవతి కెందు;
భంగంబు చేయుదురె । భర్తలే దాని!
ధర్మమార్జింప న । ధర్మ మొనరింప
వచ్చునే! మనఖ్యాతి । మచ్చమాయదొకో!
మానంబె భూషణము । మానవతి కెందు
కోలుపోయిన దాని । గోడు చేకూరు.
కాపర మది యన్య । కాంతను గోరు
టొప్పకుండిన నగునె । తప్పు మన కిందు!
మీరలే ప్రాణంబు । మీరలే యాత్మ,

మీరలే జ్ఞానంబు నాకు । మీరె ధ్యానంబు,
శివుడైననేమి కే । శవుడైన నేమి?
ఇతరుండు నామది । నెలయజాలు నొకో!
సర్వదేవతసార । సంభూతులయ్యు
కుత్సితాచారంబు । గొనజూతురేల?
వ్ర—త్రికరణశుద్ధిగా । నకలంకప్రేమ
నీవుజూతువు నన్ను । నెరుగుదు నబల,
కోరవు ప్రేమకు । మారుప్రేమంబు,
తుచ్ఛమగు స్వార్థంబు । ద్రుంచలేవైతి.
నాసాత్తు వీవని । నమ్మితి గాన
నేను వితరణచేయు । నీకు జంకేల?
సారంబు ధర్మంబు । సంసారమునను,
ఇతరార్థచయ మంత । హీనసారంబు!
అతిథి పోదోలిన । నడగు ధర్మంబు,
ధర్మంబు తప్పి మి । థ్యావాది నగుదు;
గళితుడగు నీభర్త । కంటకము కాడె?
కనుక నామేలు నే । డొనగూర్పు మతడు
కోరినదెల్ల నే । గూర్చెద నంటి-
తమియించు జాల్మడ । సత్యంబు నిల్పు.
స్వార్థపరుండనై । చాన! నిన్నమ్మి
ఆర్జించుచుంటినే । నాత్మధర్మంబు.
అతిథివూజావ్రత । మాదుకొనునాడె

చింతింపబోలు నీ । చిక్కు నిర్వారము.
స్వర్గంబునకు త్రోవ । సంకటం బతివ!
"సమకూరు విఘ్నములు। సత్కార్యములకె"
సరకుచేయుక విఘ్న । సమితి కార్యములు
నిర్వహించుట సుమ్ము । నియతి ధీరులకు;
అతిథి కోరినదాని । నర్పింతుమనుచు
నియమంబు దాల్పమే । నెలత! ఇర్వారము।
"ఒప్పకుండిన నగుని । తప్పు మన" కంటి
వ్రతభంగమును చూడ । వత్తురా జనులు
అనుచు దలపగరాదు । అతివరో! సర్వ
సాక్షి లేడే హృదయ । సారనంబునను।
వాని మొరంగుట । వశమౌనె మనకు।
ప్రఖ్యాతి వడసితివి । పతివత్ని వనుచు
నీసద్వ్రతపరీక్ష । నేడు కాగలదు,—
నీపతిధర్మంబు । నిల్పుదువొ లేదొ
ధర్మసాక్షిగ నేడు । తథ్యంబు తేలు-
ఆగంతువుండగు । నాదివిష్ణునకు
ధారపోసితి నాదు । దారవగు నిన్ను,
ధర్మమగునో కాదో । తథ్య మూరయుము-
అహా—తరుణుల కట్టివి । తర్కంబు తగదు;
ఇట్టిచో నన్ను ప । రీక్షించనేల?
మీకు దాసిని కాన । మీయాజ్ఞ శిరము

నందు దాల్చుకొనాకు । నాను విధి సతము,
బదులుచెప్పను నేను । పతియాజ్ఞ కెపుడు.

వర్త—తరుణి! ధర్మంబులకు । దైవమే పావు,
అతిథిపూజాధర్మ । మత్యుత్తమంబు.

(దాసి వచ్చును)

దాసి—అయ్యా, అతిథి యంగణమున నున్నాడు.

వర్త—ప్రేయసీ, నేను వానిని తోడుకొని వత్తునా?

అహా—ఇంక నాలస్యమేల? అన్నిటికీ మిమ్మే నమ్మి
కొన్నాను.

(వర్తకుడూ బిల్వమంగళుడూ వత్తురు)

వర్త—ఆర్యా, ఈమెయే నా గృహిణి, మీ చరణ
దాసి...(పోవును)

అహా—అయ్యా, మీ గీశయ్య నలంకరించండి.

బిల్వ—వలదు-ఇక్కడ నుండియే నిన్ను వీక్షిస్తాను.

(స్వ) మానసమా! నీవు । కానంగలేదె
కన్నులు నిన్నెట్టి । గతి కీడ్చి తెచ్చె?
ప్రభవించితివి నీవు । బ్రహ్మముఖమునను,
వీరిడి వైతివి । వెలయాలి నమ్మి,
పితృశ్రాద్ధమొనర్ప । ప్రీతి విడచితివి,
కోలుపోయితి ధృతి । కులట గలియుటకు;
ఓరుగాలియు వాన! । ఘోరమగు రాత్రి
పోరాడు చుండగా । వ్యోమంబు భూమి

కల్లోలయుతమైన । గంగలో దుమికి
శవము నాశ్లేషించి । చావుతప్పితివి!
భ్రాంతిచే సర్పంబు । రజ్జువు గాగ
కులటను గానంగ । గోడ దాటితివి!
ఏమి పురస్కార । మిచ్చె నావేశ్య?
కారించు నాతిర । స్కారంబు గుండె
వ్రక్కలు చేయంగ । వైరాగ్య మూని
సర్వంబు త్యజియించి । సన్యాసివైతి;
కృష్ణు డొక్కడ యంచు । కీరంబు పగిది
బిగ్గర నరచితివి । ప్రేమ నుప్పొంగి.
వీక్షింప నీతెరగు । విస్మయం బొదవు!
పాపిచిత్తమ! నీవు । పల్వలము చెంత
పలుమారు ధ్యానించు । బకమువలె నుండి,
కంకణంబులరవము । కర్ణముల సోక
నపురూపముగను ము । త్యపు చిప్పలోలె
తెరచి కన్నుల గాంచి । తెరవ నొక్కర్తు.
సైపంగలేక మరు । శరముల భారి
చెరుపవచ్చితి వామె । శీలంబు నిపుడు.
ఏమి యున్మాదమే । కామినుల గనిన!
కన్ను లున్నవటంచు । గర్వ మిదియేల?
ఈపాటి భాగ్యంబు । రూపరు నంచు
వందురు దేమిు! కను । వాటి దుండగము.

ప్రాణంబు పోవునను । భయముచే నదిని
క్రోడము చేర్పించె । కుల్లిన శవము!
హేయమగు వస్తువని । ఎంచమే దాని!
పునుగు జవ్వాజియు । పుత్తడి నగలు,
విలువైన వసనంబు । వెలలేని హాయలు,
ఈ రేడుజగముల । నీసడింపగజాలు
నిట్టి తనులత కూడ । నట్టిదే సమ్మ్రు.
బొందిలో ప్రాణంబు । పోయిన వెన్క
వెడలును దుర్గంధ । వీచికలె దీన,
నిది నాశరహితమని । యెంచితివేమొ!
సారహీనంబు సం । సారమని యెరుగు,
హీనతర సారంబు । నీతనువు! రోత!
కన్నులు మెరుగునను । గని భ్రమియింపగ
వెర్రివై వ్యర్థుని । వేడితివి భార్యన్.
నీదు రత్నంబులే । నిన్ను వంచించె
ఇవి లేకయుండిన । నింత వచ్చేనా?
కోలుపోయిన నివి । కొంత క్లేయంబు
కొరగామి పోయిన । కొరత యుండదుగా!
నిస్సార మెప్పుడే । న్నిత్యధన మగునా?
ఈహ వీడుమ యిట్టి । మోహజాలమున.

(ప్రకా) తరుణీమణీ, నీ సిగపువ్వు నిట్లిమ్ము. (ఆమె యిచ్చును) నాయాజ్ఞ నీ కవిలంఘ్యమని నీభర్త నీతో

చెప్పెనా?

అహ—చిత్తము.

బిల్వ—అమ్మా! నేను మీ వెంగలినుతుడను, ఈ మాట సీపతితో మనవిచేయుము, పొమ్మా.

అహ—నిజముగా నీతడు మహాత్ముడే!...(పోవును)

బిల్వ—మానసమా, ఇంత ! మమత నీకేల?

కాలసర్పంబు లీ ! కళ్ళంచు దలచి
శత్రునాశంబును ! సమకట్టు చేయ;
ఉత్తమనయనంబు ! నిత్తు నిత్తరిని.
దాన జూడగవచ్చు ! దానవారాతిన్.
జ్ఞానంబు నిచ్చునదె ! జ్ఞానేంద్రియంబు
తనుకుడ్య జాలరం ! ధ్రంబు లీకళ్ళు.
జ్ఞానరత్నము గొన ! జాలు తస్కరులు!
పొడిచెద వీటిని ! పొల్లుపో తుడిచి
సారంబు గొనెద నం ! సార సస్యమున.

(కళ్ళు పొడుచుకొనును)

కళ్ళు పోయెను కాన ! కదలుడీ యింక
కాలుసేతులు మీరు ! కంజాతు గొల్వ.

నాలుగో అంకము

—(మొదటి రంగము)—

(చింతామణి ఇంట్లో గది- దాసి, సాధువు వత్తురు.)

దాసి—ఎక్కడికి పోయిందో ఊరంతా వెదకినా ఎక్కడా కనబడలేదు.

సాధు—ఆ పిచ్చి సముద్రములో పడి యేవాడతో కొట్టుకొని పోయింది.

దాసి—మన మేమి చేతాము?

సాధు—అదే గొప్ప సమస్య. పోలీసువాళ్ళకి తెలుస్తే ఇదంతా కొనిపోతారు. ఏమిటి దారి?

దాసి—ఔను- మొన్న అంబిక ఆస్తంతా తీసుకొన్నారు. మగవాడవు, నీవే ఆలోచించు- అడదాన్ని నాకేమి తెలుస్తుంది?

సాధు—సొత్తంతా బైటికి దాటించవలెను- అదే మనము చేయతగ్గ పని.

దాసి—దాటించడ మేలాగు? పెట్టె చాలా బరువు, గోడలో తాపడము చేసినారు.

సాధు—అదే చూస్తూన్నాను-

దాసి—పోదలచుకొన్నది శాశ్వముచెవులేనా నాకిచ్చింది కాదు, దానికి నే నెంతమేలు చేసినాను!...కలికాలము!

సాధు—అంత ధర్మదృష్టి యిప్పటివాళ్ళకా! "ధర్మస్య నూత్నాగతిః" అంటారు.

దాసి—మాటల కేమికాని, ఈ పాడుపెట్టను పైకి తవ్వగలవా? మగవాడ వాపాటి బలము లేదా? గునప ముంటే నేను తవ్వితీయగలను!

సాధు—చప్పుడు కావచ్చునా? గట్టిగా కొట్టి బద్దలు చేయవచ్చును, కాని చప్పుడు మాటో?

దాసి—మగవాడవు- ఈపాటి ఉపాయము తోచ లేదా నీకు?

సాధు—ఆలోచిస్తూన్నాను.

దాసి—మూడు నాళ్ళనుండీ మొత్తుకొంటున్నావు- మట్టిబుర్ర! ఆలోచన శూన్యము! పోలీసువాళ్ళు వచ్చేసరికి నీకూ ఉపాయము తోస్తుంది కాబోలు!

సాధు—ఏమి చేయమన్నావు? నేను తలచిందొకటి, జరిగింది ఇంకోటి! గోడత్రవ్వి పెట్టె తీస్తాను- అదృష్ట మెట్లుంటే అట్లు జరుగుతుంది- (తవ్వబోవును)

(లోపల—ఎవరక్కడ? తలుపు తీయండి)

దాసి—అమ్మయ్యో! ఎవరు వారు? పోలీసువాళ్లేమో?

(లోపల—తీయరేమి? మేము పోలీసువాళ్ళము.)

దాసి—అన్నా! ఏమి గతి! కొంప మునిగిందిరా దేవుడా!

(లోపల—తలుపు బద్దలు చేయనా! తీస్తారా?)

సాధు—చూడు- ఇది నాయజమానురాలి సొత్తని నేనంటాను, నీవాలాగే సాక్ష్యమియ్యి.

(పోలీసు ఇన్స్పెక్టరు, జనానులు వత్తురు.)

దాసి—ఇనస్పేటు బాబూ! దొంగ! దొంగ!

ఇన—ఔను. ఈయింట చోరీ జరిగిన ట్లున్నది.

దాసి—బాబూ! ఈమనిషి ఇనస్పెక్టు తప్పుతున్నాడు.

ఇన—మేము రావడము చూచి "దొంగ" అని కేక వేసినావు. మంచిది (సాధువుతో) నీ వెవడవు?

సాధు—నేను చింతామణి పెంపుడు కొడుకుని. ఇదంతా ఆమెసొత్తు. నా కామె యిచ్చింది-

ఇన—తాళముచెవులు నీవద్ద నున్నావా?

1 జవా—లేకేట్టి-ఉంటే పగులగొట్టడ మెందుకు?

ఇన—నీ వూరకుండు-తాళముచెవు లెక్కడ?

సాధు—(స్వ) ఓహో! ఇతడు నన్ను విచారణచేస్తూన్నాడు!

ఇన—వీరిద్దరినీ తీసుకొనిపోయి, వీడిని చెరలోనూ, దానిని గదిలోనూ ఉంచండి- ఈ యిల్లంతా శోధించి వస్తాను.

దాసి—బాబూ! దండములు-ఈమనిషి దొంగతనా

నికి వచ్చినాడు, నే నీయింటి దాసిని, నా కాపుర మిక్కడే, చింతామణి నా యజమానురాలు. బాబూ! దండాలు! నా ధనము, ప్రాణము, మానమూ మీచేతిలో నున్నవి. నాకు బేడీలు వెయ్యకండి-నేను చెప్పినదంతా నిజము.

ఇన—వీళ్లవద్ద తాళము చెవులున్నవేమో పరీక్ష చేయండి.

1 జవా—ఓరీ, నీకు మరణము తప్పదు-ఈనేరమునకు శిక్ష తప్పదు-న్యాయాధికారితో చెప్పుకొందువు పద.

సాధు—ఆలాగే!నడవండి-(వారి నిద్దరిని గొనిపోదురు(

ఇన—మానసింగ్, ఈపెట్టెను బైట కీడ్వాడాని కెంత మంది కావలెను? నీచేత నవుతుందా?

2 జవా—ఇంకి కిద్దరు కావలెను.

ఇన—మనవల్ల కాదన్నమాటే. ఇద్దరుంటే వాలునా?

2 జవా—ఇంకి కిద్దరుంటే మంచిది.

ఇన—దొంగ దొరకినాడు కదా? వీడికెంతో చిక్కియుండదు. ధనమంతా ఈపెట్టెలో నుంటుంది-నీ వికడ జాగ్రత్తగా నుండు-నేను బయటికి పోయి రిపోర్టు వ్రాస్తాను.

2 జవా—ఆలాగే.

ఇన—నేను బైటికి పోతాను-రిపోర్టు నీవు తీసుకొని స్టేషనుకు వెళ్ళుదువు గాని.

[మొదటి జవాను వచ్చి]

1 జవా—మహాప్రభూ! కైదీలు విషము తిని చచ్చి

నారు ?

ఇన—విషమా ! విష మెక్కడిది ?

1 జవా—ఆ మగవానివద్ద నుండెను.

ఇన—వాడు చచ్చెనా!

1 జవా—వాడే కాదు-అదీ చచ్చింది.

ఇన—వదరుబోతా? ఇద్ద రేలాగు చచ్చినారు?

1 జవా—మొదట మగవాడు విషము తిన్నాడు. నేను వాడిని శోధిస్తూంటే ఆడది కూడా విషము తిన్నది-ఇద్ద రికీ ఊపిరి లేదు. శవములు స్టేషనులో నున్నవి.

ఇన—చూచితివా? మానసింగ్, ఎంత ఘోరమో-

(పోవుదురు.)

రెండో రంగము

(నడితోవలో చింతామణీ పిచ్చిది.)

చింతా— ఇక్కడ కొంతసేపు కూర్చుందాము. నేను నడువలేను, అలసినాను.

పిచ్చి—ఆలాగా ? నేను కూర్చోలేను. అతడు నాకై యెదురు చూస్తూంటాడు. ఆలస్యమైతే ఏమంటాడో ? నీవు నీ నాథునిచేర పొమ్ము- నేను నా నాథుని చేరపోవుదును... ఇక నీ దారి నీది, నా దారి నాది. కృష్ణునికి వదహారువేల గోపికలు - నీవు నీకృష్ణుని కడకు పో - నేను నాకృష్ణుని కడకు

పోతాను. అందరు కృష్ణులూ ఒకటే - "ఏక మేవా ద్వితీయం బ్రహ్మ" - నీకు నీలాగూ, నాకు నాలాగూ తోచుతాడు... శఠులకు శఠుడు-లంపటులకు లంపటుడు-కపటులకు కపటి. నేను పోనా ? పోనీ, కొంతసే పుండమన్నావు కనుక ఇక్కడే ఉంటాను.

చింతా—(స్వ) ఈమె యెవతెయో కాని కేవలమూ పిచ్చిదానిలాగు కనబడలేదు. పైకి మాత్ర మలాగున్నది! సర్వస్వమూ విడిచిననేను ఈ మెను విడువలేనా ? బిల్వమంగళు డొక్కడే పోలేదా ? కృష్ణు డందరివాడని విన్నాను ! ఈమె నింక నావద్ద నుండుమని నిర్బంధించను, ఏమైనా కానీ. నా తలవ్రాత ఎట్లుంటే అట్లవుతుంది. కాని దీనిని విడువడమంటే ఏడువు వస్తూన్నది, ఎంతమాత్రమూ మనస్సొప్పకుంది.

పిచ్చి—చూడు-ఆ పక్షి ఒంటిగా పాడుతూ ఏలా గెగురుతున్నా దో.

చింతా—అవగతమయ్యె నో - యమ్మ! నీ బోధ,
పాడు మననున కేది - పాలు పోదయ్యె !
తెలియ జెప్పిన నెంత - తెలుసుకో లేదు.
సన్యాసినివి నీకు - సభ్య క్తి కుదిరె.
ఐహిక వాంఛలు – నమరియుండుటను
కనటు పోదయ్యె హృ - త్కమలమున నాకు.
బిల్వమంగళ కుమా - విమలోదకమున
నగునేమొ మార్జన - మతని యాచింతు,

నచ్చీలు డాతడు - తొమియింపకున్న,
కృష్ణు డొట్లాశ్రయము - కృపచేయు నాకు ?
సాధు వుదాయుడు - సత్కులసూతి
నవమాన పరిచితి - నవలీపమునను.
దొరకునా కృష్ణుని - చరణ దాస్యంబు ?
అతని వద్దకు బోయి - యంజలి జేసి
పదభూళి నొసగంగ - బతిమాలు కొందు;
తొమియింపుమని యతని - చరణముల వ్రాల
నసురాగ జలనంబు - నమృతముం జిలుక,
క్షాళితంబయి హృదయ - కమలమున కసటు
నామది చేరును - నవనీత చోరు.
నీదుబోధన నాకు - వేద వాక్యంబు
ఏకాకినై తిరుగ - నేకాసనమున.
ఇచ్చయున్నది నాకు - హృదయంబులోన
పక్షీరాణిని బోల - పాడుచును నెగుర !
పోపొమ్మ్ము వ్రాణేశు - పొందుమో యమ్మ
నీకు నాయెడ ప్రేమ - నిలిచియుండినను
చూచి పో మొక్కసారి - జోహారు లిత్తు.

పిచ్చి—పోతాను. పిచ్చివాళ్ళకు నేను తల్లిని. నీవు నాకు తల్లివి. (వినుట నభినయించి) అదుగో, విను. వేణునాదములాగుంది.

చింతా—ఏదీ? ఏమీ లేదు. నీవు భ్రాంతిపడుతూన్నావు.

పిచ్చి—పాట-

నలిత మురళీ-నినాదమే అది-సందేహమేలా॥న॥

కాదని మరపించెదవా-? మరల వినసఖ-మురళి వినుసఖ

లలితా లాపమదిగో-నూతన రాగంబేడో॥న॥

మళ్ళీవస్తాన-సెలవు-సెలవు...(పోవును)

దింతా—ఏడ్వకున్నా రేమి ♦ యీకృణములార!

ఎప్పుడు నొరులకై ♦ యేడ్చి యెరుగరుగ!

అలనాడు గుణఖని ♦ యీ మహోమహుడు

అభిమానభరమున ♦ నడవికి జనియె,

నాడైన కరుగవు ♦ పాడు మానసము

చేతనశూన్యమా ♦ శిలవొకో నీవు?

కన్నులారా, మీకు ♦ కలదేని కరుణ

విడువుడు బాష్పము ♦ ల్వెల్లువలు గట్ట

తనూజులమున నీహృ ♦ దయహీనత్వ

మంతయు క్షాళితం ♦ బగును సత్యంబు.

పాపాగ్నితప్తమా ♦ ప్రాణంబు దాన

శీతలత్వంబును ♦ చెంది సుఖియించు.

ప్రవహించునప్పుడా ♦ ప్రబలస్రోతమున

బద్దలగునేమొ నా ♦ బండహృదయంబు?

జీవితము నాకు తో ♦ చెడు శ్మశానముగ

స్వార్థాగ్నిజ్వాలల ♦ సహియించలేను.

మరుభూమి యసదగు ♦ మానసంబునను

అంకురింపగజాల ♦ దనురాగ లతిక
స్వార్థాగ్ని శిఖలందు ♦ పాపసమిధలను
వేల్చి నన్దహియించు ♦ వేడ్క మెవ్వరికొ?
నను రాయిగా నెవ్వ ♦ రొనరించినారొ?
పతితపావన! దీన ♦ బంధు! దయాళు!
వేధించు నీమనో ♦ వేదనవల్ల
ప్రాణంబుపోయెడు ♦ త్రాణ నాకొనగి
హరియింపు మీవ్యధ ♦ అబలనే గాన.

(బిచ్చగాడు వచ్చును)

బిచ్చ—ఏమమ్మా, ఒంటిగా కూర్చొని ఏమాలో చిస్తూన్నావు? ఇంటికి పోదామా?

చింతా—నీ వెవడవు?

బిచ్చ—నేను బిచ్చగాడిని-పిచ్చిది తాళము చెవులు నాకిచ్చింది-ఇంటికి రావలెనని నీకుంటే నేను కొనిపోతాను. అదేమి కొరకొరలాడుతూన్నావు? నేను దొంగలాడడానికి నీవద్ద నేమీ లేదే!

చింతా—నే నింటికి రాను.

బిచ్చ—ఎక్కడికి పోదువు?

చింతా—కల్లెక్కడి కీడిస్తే అక్కడికి.

బిచ్చ—నేను నిన్నెందు కడిగినానో ఆకారణము వినుం. నేను బృందావనము పోవలెనని నిశ్చయించుకొన్నాను. నీకు కూడా రావలెనని ఉంటే ఇద్దరమూ పోదాము. నన్ను

పోషించే భారము మాత్రము నీది.

చింతా—నాచేతిలో ఎరని ఏగాణి లేదు. బిచ్చమెత్తి పొట్టపోసుకోవలసి ఉంటుంది.

బిచ్చ—నన్ను పోషించు భారము నీది.

చింతా—నే నింటికిపోయి సొత్తు తెస్తానని తలచుతున్నావు కాబోలు! అట్లు జరుగనేరదు. నాసొత్తుకోసము నాకు విషముపెట్టడమునకు కృత్తరపడినవాళ్ళకి దాని నిచ్చినాను. సొత్తెట్టివిషమో వా ళ్ళెరుగరు. కాళము చెపులు నేను పారవేయడము నీవు చూడలేదా?

బిచ్చ—చూచినాను. ఉండుండుము. ఈమూట విప్పుతాను, ఈ యాభరణ మెవరిది?

చింతా—అదేమో?

బిచ్చ—చక్కగా చూడు-ఇది నీది-పోల్చుకోలేదా?-పిచ్చిదాని కివ్వలేదా?

చింతా—అది నీకెట్లు వచ్చింది?

బిచ్చ—దీనిని నేను దొంగిలించ నక్కరలేకుండానే ఆపిచ్చిది నాకిచ్చింది.

చింతా—అది నీది-నాదంటా వేమి?

బిచ్చ—ఇది నావద్దనుంటే నాకు డెబ్బులు తప్పదు. పిచ్చిదానినీ పిల్లవాళ్ళనూ మరపించుట సులభము.

చింతా—అందుకే అది నీది.

బిచ్చ—పిచ్చిది నాకు దీని నిచ్చింది కనుక ఇది నా

దన్నావు, సరే, నేను ఓకిస్తాను; అప్పుడు నీది కాదా?

చింతా—నాకు సొమ్ములతో పనిలేదు.

బిచ్చ—ఒక్కసారి దీనిని పుచ్చుకో, నేను తీసుకొంటాను.

చింతా—నీకు పిచ్చిపట్టి నట్లుంది.

బిచ్చ—నేడు మూర్ఖుడనని, నీవు వివేకుడవు కలదాన వని అనుకొన్నాను...నా వృత్తాంతము చెప్తాను వినుము. నాకు దొంగలాడడ మలవాటు; ఈనాడు పోయేటట్లు లేదు. ఏదైనా దొంగలాడకపోతే నాకు నిద్రపట్టదు. ఇది నా కను భవమే. ఏమి చేయుగలను? ఎక్కడా పాపిట పాపకుంటే ఒక చెట్టును మనుష్యుడని భావించి యీ మూట నొక కొమ్మకు తగిలించి "ఇది నీది" అని చెప్పి, అర్ధరాత్రమున చెట్టు ఆకులు కదలనప్పుడు, అది నిద్రపోతూన్నదని భావించి తక్కుతూ తారుతూ మూట పెల్లగావిస్తి వెక్కి పోలీసు వారు వెంబడిస్తూన్నట్లు భావించి, పరుగుపరుగున దాటి పోయి, తుప్పచాటున దక్కి కొంతసేపటి కామూటను తల క్రింద పెట్టుకొని నిద్రపోతూంటాను. ఈ రీతి నీవు పుచ్చుకుంటే నీవద్దనుండి దానిని దొంగలాడి, దాని నమ్మి యీ మూటతో నీవెంటా తిరుగుతూంటాను. నీమేలుకే చెప్పుతూన్నాను. సుకవాసివికాయక్లేశమున కోర్వలేవు, పిచ్చి దానిలాగు నీకు శక్తికల్గితే నన్ను పోషించుమువు.

చింతా—(స్వ) పూర్వసంస్కారమా! పోజాలవేమొ

ఎంతకాలంబునకు ♦ అంతమొందెదవు?
తారాడుచున్నను ♦ తరువులనడుమ
కలుషితశయ్యయే ♦ కన్నులను కట్టు,
తనువు నమ్మితి నట ♦ ధనము చేకూర్చ.
జిహ్వ గోరుచునుండు ♦ శ్రేష్ఠ రుచిచయము,
విసమును బంధువులు ♦ మెసవినవన్న.
మలినవస్త్రంబులు ♦ మదికి సచ్ఛవుగ
ఆభరణంబుల ♦ నాశించుచుంటి
మోహజాలంబున ♦ మున్నిపోవగను.
నెర చింతచచ్చిన ♦ విరుగదు పులువు,
పాడుసంస్కారంబు ♦ బాధించుచుండు.
చిరజీవిగా దీని ♦ జేసెనో బ్రహ్మ
అంత మొందదు కల్ప ♦ మంతమగుచుండ!

బిచ్చ—ఏ మాలోచిస్తూన్నావు. తల్లీ పిల్లడువలె తరలుదాము రా.

చింతా—ఎక్కడికి?

బిచ్చ—నీచిత్తమునకు సచ్చిన చోటికి.

చింతా—నరే-పద...(పాడుతూ పోవుదురు)

—• మూడో రంగము •—

—

వర్తకుని యింటిలో దంపతులు.

వర్త—ప్రేయసీ, నవ్వుతూన్నా వేమి?

అహ—తల నెరిసింది, ముసలివా రవుతూన్నారని నవ్వినాను. మీ రెందుకు నవ్వుతూన్నారు?

వర్త—వయస్సు ముదిరినకొద్దీ ఈషణత్రయము హెచ్చుతూందని!

అహ—మీకైతే పెళ్ళియాడవలెనని యున్నది గాని, పిల్ల నెవ రిస్తారు? మీ రేమిపీగుతారు!

వర్త—అయితే ఇక్కడున్న లాభము లేదు- పోదాము పద-

అహ—అలాగే కానీ.

వర్త—ఎక్కడికి పోదాము?

అహ—నా కేమి తెలుసును? మీరే చెప్పండి.

వర్త—తెలియకేమి?

వలిత కేశము చెప్పు • పల్కులను వినుము;—

"వచ్చుజుమీ జాముడు • వడి గొనిపోవ,

కాలంబు సమీపించె • బాలుడవు కావు,

ముడివేయు మీవింక • ముత్తి బత్తెమును,

సంపదలన్ని నీ • సరస రాబోవు,

పోవునప్పుడు రాదు • వుచ్చివక్కైన,

కాలంబు గడిపెదు ♦ కౌతుకములందు,
హరిని భజింప వీ ♦ వన్యముల దగిలి.
బాల్యంబు జారగా ♦ బాడిలో నాడ—
కనక కామినులతో ♦ గడచె యవ్వనము—
పాతగిల్లిన యాట ♦ బాగులే దంచు
కొత్తయాటల నాడ ♦ గోరుచున్నావా ?
జీవితమంతయు ♦ జీర్ణించె గనుము—
నీ వారలందరు ♦ నీవింట రారు,
ఎట్లుపుట్టితివో నీ ♦ వట్లు పోవలయు,
చిరసంగు లెవ్వరు ♦ జేరంగ రారు,
ఒక్కడవె వచ్చితి ♦ వొక్కడవె పొమ్ము”
అహా—ప్రాణనాథా, యిట్లు ♦ పాడియే తలప ?
మొదట పుట్టిరి మీరు ♦ ముక్కంటి కరుణ,
మీ వెనక్క జేరితిని ♦ మేదినీతలము ;
అగ్నిసాక్షిగ నన్ను ♦ పెండ్లియాడిన నాడె,
అర్ధదేహం బిచ్చి ♦ యాదరించితిరి,
మీ ప్రాణసమితియు ♦ నా ప్రాణసమితి
యొండొంట బంధించి ♦ రొప్పుగను మీరు.
నాదు ప్రాణంబులు ♦ నాథ మీయవిగ—
మీదాననే గాన ♦ మిమ్మెట్లు విడుతు ?
ఇద్దర మొకసారి ♦ యేగుదము నాకు
మీరలే ప్రాణంబు ♦ మీరలే యాత్మ,

మీరలే జ్ఞానంబు • మీరె ధ్యానంబు,
వస్తువు తోడనే • వచ్చుచుండును నీడ
చంద్రిక బాయునే • చంద్రు నెవుడైన?
భర్తవెంటనె పోక • పతివత్నులగువారి
పరికృతి ధర్మంబయి • పరగుచుండు.

వర్త—అట్లైన బృందావనము పోదామా?

అహా—మీచిత్తము.

వర్త—సరే- సిద్ధము చేయుము-

(గోపబాలుడు వచ్చును)

గోపా—అయ్యా, మీరు బృందావనము పోవుదురా?

అహ—నాధా! చూడండి డీబాలు డెంత చక్కనివాడో- నీ వెవరి బాలుడవు నాయనా!

గోపా—నేను గోపాల బాలుడను.

వర్త—ఇక్కడి కెందుకు వచ్చినావు?

గోపా—ఊలాగే తిరుగుతూందును.

వర్త—కారణము?

గోపా—మీరు బృందావనమునకు పోవుదురా అని అడుగ వచ్చినాను.

వర్త—అడగడ మెందుకు?

గోపా—ప్రతియింటా ఈ లా గడుగుతాను.

వర్త—కారణము?

గోపా—చెప్పనా?

అహ—నీవుకూడా మావెంట వత్తువా?

గోపా—ఆఁ.

అహ—(స్వ) ఈ బాలకుని ఎత్తుకొని ముద్దాడవలె నని యున్నది. (ప్ర) మీఅమ్మ యేమంటుందో?

గోపా—నాకు తల్లీ లేదు తండ్రీ లేడు.

అహ—మీరు ల్లెక్కడ బాబూ?

గోపా—గోపకుల యింటగోవులు కాచుతూంటాను.

అహ—ఇంత చిన్నవాడవు! గోవులను కాయగలవా.

గోపా—ఆహా.

అహ—నిజముగా నీ కెవ్వరూలేరా?

గోపా—మీరే నాకు తల్లిదండ్రులు.

అహ—ఆలాగా? ఏదీ పిలువు అమ్మా అని.

గోపా—అమ్మా! అమ్మా!

వర్త—పాపము, దిక్కులేని పసివాడు.

గోపా—నాకు నేనే దిక్కు, ఇంక కెవ్వరూ లేరు.

వర్త—మేము నేడే బృందావనము పోతాము?

గోపా—మరీ మేలే!

వర్త—నీవుకూడా బృందావనము రావడమెందుకు?

గోపా—నా కోచిక్కు ప్రాప్తించింది.

వర్త—ఏ దది?

గో—అందువల్ల గోవులు కాయలేను, ఆడుకోలేను, బృందావనమునకు పోలేను! నన్ను బృందావనము మీతో

రానిస్తే అదేమిటో చెప్పుతాను, మీతో బృందావనము రానిస్తారా.

వర్త—ఎందుకు?

గోపా—అతనికి గళ్ళు లేవు. "హాకృష్ణా, కృష్ణా" అని అరుస్తూ గుండెలు బాదుకొంటాడు, నేను చూడలేకున్నాను. దేనిలో పడతాడో అని ఎప్పుడూ కాచుకొనే ఉంటాను. కబోది-కూడే ముట్టడు. నేను బలవంత పెట్టితే కాస్తతింటాడు.

వర్త—ఆ మహాత్ముడే!

అహా—బోనాను- బోధపడ్డది-

పర్త—అత డేడీ?

గోపా—అడవిలో నున్నాడు-

వర్త—ఏమి చేస్తూండును?

గోపా—ఎప్పుడూ కృష్ణనామస్మరణే. కృష్ణా, కృష్ణా! అని అరుస్తాడు! కృష్ణుడు ఇతని తాతముత్తాతలనాటి సేవకుడనుకొన్నాడు కాబోలు?

పర్త—(నవ్వి)ఇంకా ఏమి చేస్తూంటాడును?

గోపా—జపమూ, సాష్టాంగ నమస్కారాలు. ఒక ప్పుడు నేల నెత్తి కొట్టుకొంటాడు...మీవెంటా అతన్ని తీసుకొని పోతారా?

వర్త—అతడు వస్తాడా?

గోపా—నే నొప్పించి తీసుకొస్తాను. బృందావనము తీసుకొనిపోతే అక్కడ కృష్ణుడు దొరుకుతాడు-

వర్త—ఆ సంగతి నీకేలాగు తెలుసును?

గోపా—కృష్ణనామస్మరణతప్ప అతని కింకో పనిలేదు, ఆలాటివాడు బృందావనము పోతే కృష్ణు డగపడడూ?

వర్త—బృందావనము పోతే కృష్ణుడు లభించునా?

గోపా—దొరకడేమి? నీవు గొప్ప జ్ఞానివే!

అవా—నీకు కృష్ణు డగుపడ్డాడా?

గోపా—నేను కృష్ణా, కృష్ణా అని తదేక ధ్యానముగా భజన చేస్తున్నానా? నామనస్సంతా గుడ్డివానిమీదే ఉంది, అతని నామమే నేను స్మరిస్తూంటాను. నా కతడే కనిపిస్తూన్నాడు. దేనిమీద గురి ఉంటే అది లభించును.

వర్త—నీమాటలు వింటే నాచిత్త క్షేత్రమందు కొత్తగా ఆశాంకూరము మొలుస్తూంది...బృందావనము వెళ్లితే ఎవరికి దేనియందు గురిఉంటే వారికది లభిస్తుందా?

గోపా—పోయి చూడరాదా?...నేనాతనితో చెప్పనా?...మీరు రేవుచేరి నావపై పోతారు కదా? నే నతని నక్కడికి తీసుకొని వస్తాను. నదియొడ్డున మూడుచెట్లక్రింద అతడున్నాడు, అక్కడ బ్రహ్మరాక్షసున్నాడని వదంతి-ఆచెట్లక్రిందే అతడున్నాడు! నాకు వేళ మీరుతూన్నది, నేను పోతాను, మీరు రండి. (పోవును)

అవా—ఈ బాలుడు గోపాలునిలా గున్నాడు. అమ్మా అని పిలిచినతోడనే నాకు ఒళ్ళు పరవశ మయింది.

వర్త—ఇతడు రావడము చేతనే మన కాశ కల్గింది.

ఆమహాత్ముడు మనవెంట వస్తాడా ? మనయింట నుండుమం టేనే ఆశ్రమ సమ్మతించలేదు. దగ్గరే ఉన్నా మనకు దర్శన మబ్బలేదు...ఈ గోపాలు డెవరబ్బో ?...నందబాలుడే కాడు గదా ! భీకరారణ్య మధ్యమున చీకును కాచుకొని యున్నా డట ! భక్తవత్సలుడైన పరమేశ్వరుడే కాబోలు ?

అహా—కోరకుండానే బంధువునయ్యాడు, కనకుండానే కొడుకుగా నాకు లంభించాడు, నేను గొడ్డుపోగినాను. ఈయిద్ద రినీ వెంటబెట్టుకొని బృందావనము పోదాము.

సర్వ—వాళ్ళు మనవెంటా వస్తారా అని సంశయిస్తూ న్నాను.

అహా—తప్పకుండా వస్తారు . ఆబాలుడు సామాన్య గోపబాలకుడు కాదు . సాక్షాత్తుగా నందనందనుడే ! అన్న మాట తప్పుతాడా ?

సర్వ ...సరే-ఇంక కాలహ్యం మెందుకూ?ఇప్పుడే పోదాము.

—•—

—• నాల్గో రంగము •—

—•—

బిల్వ—హాకృష్ణా!కృష్ణా! ఎక్కడున్నావు ? నాకగప డవా ? నీ వంతర్యామివి కావా? నా ప్రాణ మతి వ్యాకుల మైంది. ఇప్పుడైనా దర్శన మివ్వవా? ...దీనదయాళూ ! అనాథ నాథా! ఎక్కడున్నావు? కృష్ణా! కృష్ణా! (పడిపోవును.)

గోపా—(బిల్వ॥ చెవిలో) కృష్ణ, కృష్ణ, కృష్ణ!

బిల్వ— (దద్దిరిల్లి లేచి)
ఏడి కృష్ణుండేడ కేగెను? । వేణునాదం బెట్లు వినబడె?
శ్యామలంబగు చంద్రబింబము । నరస చేరదుగా!
నాథుతోర్కెల సడ్డు నెవ్వడు? । నీలవర్ణము నిర్దయుండా?
ఐనకాని స్మశీసిపంతము । ఆర్తి యణగదొకో?
చెంత జేరియు చిక్కడాయెను । కాలమంతా కడచుతున్నది,
కాయముడిన కార్యమేమిల? । అంత యుస్థిరమే!
తెలుసుకొంటిని తెలివివచ్చెను । నోచితిని తొరనోములన్నియు
ఏమిచేతు నికెందుపోవుదు? । ఏదికనబడ దే!
శ్రీహరిని నిట కెవరుచేర్తురు? । వీనులందున వేణునాదము
నింపి కావుము నీలవర్ణా । నీకు మ్రొక్కెద గా?
మోవి పిల్లనగ్రోవి నూదుతు । శిరమునను సిగ శేఖరింపగ
కరమునను కంకణవ్రజము । ఘల్లుఘల్లుమనగ;
చెన్నుమీరెడు చిరుతపాపడ! । వన్యసుమముల వనస లలగ
నన్నుబ్రోవుము నల్లనయ్యా! । నాకు దిక్కెవరు?
గోపా—నీకు దిక్కులేకేమి? నీవద్ద నే నున్నానే!
బిల్వ—తిరిగి వచ్చినావా? గోపాలా, నీవు నన్ను పాడుచేయనెంచినావా? నీమాట వినబడగానే నాకు శ్రీకృష్ణుడు మరువు వచ్చును. నీ వెవడవు బాబూ! దిక్కుమాలిన నాపైని నీకు వాత్సల్యమెట్లు కలిగింది? నన్ను విడిచి పోడూ నాయనా? నాకు నద్గతి లేకుండా ఏలా బాధించుతావు? పట్టుకొందును పాదపద్మము । లెట్లుతీర్చెదో తాపజ్వాలలు

కట్టికుపుచు గున్న పాపము లెట్లు నశియించున్ ?
పొమ్మ్ము కృష్ణుని నరసిరమ్మ్ము అమ్ముకొందును నీకు దేహము
తెమ్మ్ము కృష్ణుని లేకయుండిన వమ్మ్ము బ్రతుకు నువూ?
ఏల తీసెదు నాగుప్రాణము ? ! జాలి యిసుమంతైన లేదా !
కలయె కద సంసార మంతట కలుగు చేటు యిటుల్.
కాటి కిక నే కాలుసాచితి నీటుమంతువొ పాల ముంచెదొ
కూటికిని మరి గుడ్డకేనియు కోరబోను నిన్ను.
నాకు తోడుగ నిట్టియడవిని పాకులాడగ నేల నీవిక
నీకు తెలుసును తెమ్ము కృష్ణుని పోకు పెరపోకల్.
ప్రేమసుధ దహి ంచుచున్నది నా మనో వాంఛితము తీరదు
కామజనకుని గాంచగల్గిన కామమే యుడుగున్.

గోపా— నే నెంత మొరపెట్టినా ఆహారము నంటకున్నావు ?

బిల్వ—తింటాను కాని నీవుపో, నీవు నాదగ్గరుంటే కృష్ణుని మీదికి నాచిత్తము పోనే పోదు. త్వరగా పోయిరా బాబూ !

గోపా—భోజనము చేసెదవా ? నేను కాక వేరెవ్వరు నిన్నిట్లు నిర్బంధించేవాళ్లు ? బ్రహ్మరాక్షసి భీతిచేత ఇక్కడి కెవ్వరూ రారు.

బిల్వ—

అరుగు మిప్పుడే నీవు- గోపాలా- బాధ- భరియింపజాలను॥గో॥
నల్లనయ్య చిక్కడాయె-గో॥ మనసు-తల్లడిల్లు చున్నదయ్య॥గో

కాలమెల్ల గడచిపోయె-గో॥ గో-పాలబాలు జూపుమయ్య॥గో॥
క్రుంకుచున్నదదిగొపొద్దు-గో॥ద్విజు-లింకసంధ్యవార్చిరి॥గో
దినము లిట్లె గడచిపోవు-గో॥ వాని-గనుటయెప్పుడెచ్చోట॥గో॥
బ్రతుకజాలజూడకుంటె-గో॥ నేను-బ్రతుకకుంటెజూచుటెట్లు॥గో
పిల్లగ్రోవి వినబడునదె-గో॥ నల్ల-గొల్లవాని గొసిరమ్ము॥గో॥
డిల్లపడెను నామనంబు-గో॥ అల్ల-నల్లనయ్య దయలేదు॥గో॥
రాధానాథరావయ్య-గో॥ మరణ-బాధదీర్ప వేమయ్య॥గో॥

గోపా— సీవిట్టు లరుస్తూ ఉండు, నేను వింటూ ఉంటాను.

బిల్వ—నీవు బాలుడవు, ఊగక కూర్చోనీవు, పోయి ఆడుకో.

గోపా—నేను పోతే "నే నొంటరిగా నున్నాను, దిక్కులేదని" మొరపెట్టుతావు! అడివింటే నా కడుపు చుమ్మలువారుతుంది. నిన్ను విడిచి పోలేను!

బిల్వ—నీవు నన్ను సర్వవిధములా పాడుచేయ కలచుకొన్నావు. నీపై నేదో చెప్పలేని వ్యామోహము కలిగి కృష్ణునిదెసకుసా బుద్ధి పోనే పోదు నిన్నుండమనలేను, పొమ్మనలేను, ఈ ప్రాణములే ఇంతచేటుకి మూలము, కాకక వీటిని పోగొట్టుకొంటే కొంతశాంతి కలుగుతుంది! ఆత్మహత్య చేసుకొంటాను.

గోపా—వద్దు, వద్దు, నాకూ మతి పోతుంది. నీవుంటేనే నాకు కాలక్షేపము జరుగుతుంది, లేకుంటే తోచదు.

బిల్వ—అన్నా ! నీ వెక్కడ నాకు ఎదురుచుక్కలాగు దాపురించినావు ! నిన్ను వదలుతో లేను ! చక్కనుంటే చావనివ్వవు !

గోపా—నీకు బృందావనము పోవలెనని లేదా ? నడువు-పోదాము.

సనకాది యోగినుతు-జనకాది యోగినుతు
కనకవసనాలంకృ-తుని గాంతు వచట.

బిల్వ—

బృందావనమున కేగుదము-అట-కందర్పజనకుని గాంచుదము॥
(పేమధామమునుజేగుదము-మన-కామితఫలముల గాంచుదము
యమునాపులినమునరయుదము-అనయము గోపాలునిపాడుదము
ఆలమందలను గాయుదము-వన-మూలాధరుతో నాడుదము
గోపబాలు నటగూడుదము-మన-పాపసంచయము బాయుదము॥
కృష్ణకృష్ణయని కేరుదము-మన-తృష్ణల దీర్పగ వేడుదము॥
పార్థసారథిని పాడుదము-పురు-షార్థములన్నిటి బడయుదము॥
ఈషణత్రయమునువీడుదము-భక్త దూషణపరులత్యజించుదము
యుక్తులన్నిటి నొలయుదము-అల-ముక్తినతీమణి ముట్టుదము.

(పోబోవును)

గోపా—అటు కాదు, బృందావన మిటుంది. (తివ్వును)

బిల్వ—

కందు మల బృందావనంబును-అందమున నగునందనంబు-ము
కుందపదరాజీవరంజిత-సైకతస్థలముల్॥

జుమ్మనుమ్మను తుమ్మెదలరొద-లిమ్మ్రుగా మురళీరవమ్మును
కమ్మనగు పారిజాతమ్మ్రులు-గ్రమ్మ్ర వాసనలన్॥
గోపికాబృందంబు నడుమను-గోపబాలుడు పట్టమహిషులు
తాపసేశ్వరు లెల్లగొలువగ—రాసములు సలువన్॥
కట్టిపీతాంబరము చేతను-పట్టిమురళిని పాలసంద్రపు
పట్టి రాధయు రెండుప్రక్కల-వింతతళుకొత్తగా॥
మాధవార్పితమైన భక్తిర-మాధవార్చనలగ్నశక్తియు
సాధనంబులు గాన ముక్తియు-సాధ్యమగు మనకున్॥
గోపా—దా, పోదాము.

తోడిరాగము.

బృందావనవీధులగో-బృందములను గాచుదము
నందరులగు గోపయువక-దంబంబుల నందడితో॥బృం
ధ్యానించుచు శ్రీకృష్ణుని-గానము వినుచుండి సుధా
పానము జేయుచును దేవు-నానతమును వీక్షించుచు॥బృం

ఐదో అంకము

—:మొదటి రంగము:—

(బృందావనమున గోవర్ధనగిరి ప్రాంతము)

చింతా—లోగడ ఆత్మవంచన చేయుడమునకు సీ వె
న్నోవేషములు వేసినావు. శ్రీ కృష్ణు కృపారసము సీపైని
వర్షించడాని కెట్టి వేషము వేయవలెనో ఎరుగుదువా? మా
నవులను వశపర్చుకోవడమునకు స్వర్ణాలంకారములను ధరించ
వలెను, చిత్తమును పాపపంకిల మొనర్చవలెను. ఇప్పుడో,
వాటితో పనిసరి. ఇకను విభూతిధారణమే శరణ్యము. లేకుం
టే శ్రీ కృష్ణుని కృపకు పాత్రురాలవు కావు - ఇట్టి సుందర
పవిత్రాంగలేపన మిదివర కెరుగవు. (పులుము కొనును)

వేషభూషణముల । వేడబము చెల్లె,
కేశపాశమ! యికను । కికురింప గలవె?
నాదు మిత్రుడవని । నన్ను వంచించి,
అందకాళ్ళకు మోద । మందజేసితివి,

ఉరులజిక్కియు క్రుక్కి । ఉరుమనో ధైర్య
మును విడనాడి, సతి । మును నిన్నుగొల్చి,
భ్రాంతులై, వ్యామోహా । ధ్వాంతమున బడిరి.
శఠుడవు నీవు వం । చకుడవుగాన,
మొదలంట ఖండింతు । సదయులను నింక
వంచింపనేరవు । క్రించుదనమునను;
పాపంబు తొలగ గో । పాలుని కరుణ
వర్షించు, చేకూరు । హర్ష మునిశంబు,
నినుద్రుంప జను పాప । నిచయ, మటుపైని
పతితురాలని బ్రోచు । పతితపావనుడు.

(గోపాలుడు వచ్చును)

గోపా—చాల్చాలు! కేశపాశము నేల ఖండిస్తావు? వద్దు, వద్దు.

చింతా—ఎవ్వ డీ బుడుతడు? వీనిని చూస్తే కళ్లు చల్ల నౌతున్నవి.

గోపా—నీవేనా కృష్ణనామస్మరణ చేసినావు?... మాటాడవేమి?... నేను పోతాను.

చింతా—నీ వెవడవు?

గోపా—నీకు మర్యాద తెలియదు- "ఎవడవు నాయనా!" అనవలెను... అప్పుడు నీతో మాటలాడుతాను.

చింతా—ఎవరి బాలుడవు నాయనా? నిన్ను చూడగానే నాహృదయమున దడ పోయి మనస్సు కుదుటబడ్డది... ఒక్క

మాటాడవా?

గోపా—ఇప్పుడు మనము మిత్రులము-నేస్తము కట్టుదామా?

చింతా—అమ్మయ్య! ప్రాణాలు లేచివచ్చినవి.

గోపా—అయితే కృష్ణుని ప్రేమింతువా? నన్ను ప్రేమింతువా?

చింతా—అయ్యో! నాహృదయము ప్రేమశూన్యము, ప్రేమించుభాగ్యము నా కబ్బునా?

గోపా—కృష్ణుని ప్రేమించి తన్నామస్మరణ మాచరించు, నీ కలవరము తీరును-నేను పోవుదునా?

చింతా—వద్దు-నీవు పోవద్దు, నా మనవి వినుము.

గోపా—బృందావనము చేరినాము-ఇప్పుడు చెప్పు—కృష్ణుని ప్రేమిస్తానా? నన్నా?

చింతా—ఇద్దరినీ ప్రేమిస్తాను.

గోపా—అది పొసగదు. ఎవరినో ఒకరినే నమ్ముకో-నన్ను నమ్ముమని నిర్బంధించకు-నీవే ఆలోచించుకో (బిచ్చగాడు వచ్చును)

బిచ్చ—అహా! ఏమి మోహనగోపాలమూర్తి! ఇతడు వ్రజబాలుడేమో?

గోపా—మనము నేస్తుల మౌదామా?

బిచ్చ—ఆలాగే. (మూట సర్దును)

గోపా—అయితే, దొంగా! మూట దాస్తావేమి?

బిచ్చ—అబ్బే! ఇందులో ఏమీ లేదు...(తడబడును)

గోపా—లేకుంటే అది యీలాగు తే. ఆ ముడి ఎందుకు?

బిచ్చ—ఓహో! ఇది బృందావనము. (మూట పార వేయును)

చింతా—ఏమి నాయనా, నాతో నేస్తముకట్టి ఇంకొకనితో మైత్రి చేస్తావా?

గోపా—ఏమీ? కూడదా?

చింతా—ఆలాగైతే మనకు మైత్రి పొసగదు.

గోపా—పోనీ, నన్ను పిలిచినప్పుడే వస్తాను! (పో బోవును)

చింతా—ఆఁ ఆఁ. ఉండుండు.

గోపా—ఎందుకూ? మనకు పొసగ దన్నావే! (పోవును)

బిచ్చ—బాబూ, బాబూ, కొంచె ముండు.

చింతా—అయ్యో! పోయెనే! నా కాకలి వేస్తూంది.

బిచ్చ—ఏమైనా తెచ్చిపెట్టనా?-అదిగో పిచ్చిది-

(పిచ్చిది వచ్చును)

పిచ్చి—తెలిసింది-శ్రీకృష్ణుడు నన్ను బ్రోచును,నాతల్లిని చూడగానే నాకు ధైర్యము చిక్కింది. కాత్యాయని నారాధించి గోపికలు శ్రీకృష్ణుని పొందినలాగు నే నీమె నాశ్రయించి నాకోర్కె సఫలము చేసుకుంటాను. మాఅమ్మ ఎవరితో

మాట్లాడింది? అధిక తేజోవంతుడైన ఆసన్యాసి ఎవరు?

బిచ్చ—ఈమె యిచ్చటికి వచ్చింది గనుక నా కార్య యము దొరికింది. (పిచ్చిదీ శిష్యులూ వెంటరా సోమగిరి వచ్చును.)

పిచ్చి—నువు కిక్క డేమిపని? పోదమా? ఇల్లు విడచి చాలకాలమయింది!

సోమ—ఔను, పోవచ్చును.

పిచ్చి—నా మానసమున నేదో యుండి ఇన్నాళ్ళూ నన్ను తిప్పింది. ఎం తవరూన మయింది! అడవులన్నీ తిరిగి తిరిగి దిమ్మరి నైనాను.

చింతా—ఆమ్మా, కరుణామయీ, నాతో నొక మాటాడవా?

పిచ్చి—తల్లిని నేను కాను. ఇతని నడుగు.

చింతా—నీకొర కెంతో వెదకినాను, ఎందరినో అడిగి నాను. నా మనో నాంఛాఫలసిద్ధి అయ్యేటట్లు నన్నాశీర్వదించు. (సోమగిరితో) మహాత్మా, నాకు తరణోపాయ మేది? నేను దార్భాగ్యురాలను. రాధావల్లభుడు నా బాధలతొలగించునా?

సోమ—అతడు పతితపావనుడు, తప్పకుండా నిన్ను దరిజేరుస్తాడు, చింతించకు.

చింతా—పాషాణనిర్మితము । దోమకలితంబును
నీరవ మరుభూమి । నీరవర్జితము
నామనం బటనెట్లు । ప్రేమ జనించును?

అనుతాపగ్నిహ్నాచే । తను దగ్ధమయ్యె,
ప్రేమాంకురం బెట్లు । పెంపొందు దీన? నిది
అర్పింప కృష్ణునకు । నర్హ మయ్యెడునా?
లేకున్న దయజేసి । నాకు బోధింపుమా
ఏ తెరంగున్నదో । ఏర్పరచి తండ్రి!
పాత్రత యబ్బ గో । పాలునిదయకు నే
డైహికమందు నా । కరుచి జనియించె!

సోమ—అమ్మా, నేను దీనుడను, హీనుడను, నీ కేమి యుపాయము జూపగలను? ఈపురమునలే బిల్వమంగళుడను సిద్ధుడున్నాడు. అతని శరణు వేడితివా, తరణోపాయము తప్పకుండా చూపగలడు.

చింతా—అయ్యా! మీరు నాకు గురువులు-ఉపాయముందని విన్నతోడనే నా కాశ కలిగింది, కాని నేను మహాపాతకిని, ఆతని యెడ నెన్నో అపరాధము లొనర్చినాను.

సోమ—సంకోచింపకు. ఆతడు పరమయోగి, అపరాధములను లెక్కచేయువాడు కాడు.

చింతా—నా దురదృష్టమువల్ల మీ యుపదేశము విఫలము గాకుండుగాక! అత డెక్కడ నున్నాడో సెలవిచ్చెదరా? ఇక్కడికి వచ్చినప్పటినుండీ వెతుకుతూన్నాను, దర్శనము కాలేదు.

పిచ్చి—నేను చూపిస్తాను రా. నీవు నాకూతురివి కనుక నిన్ను నీవతి కర్పించుతాను. నిన్నక్కడ విడిచి పోయె

దను- ఏదువకు!

బిచ్చ—అమ్మా! నీకొడుకును మరచినావా?

పిచ్చి—లేదులేదు- నీవూ నావెంట రా.

బిచ్చ—నా కేదేనా తరణోపాయ ముందా?

సోమ—నీవు మంచివాడవు, ఈబృందావన మానంద ధామము. ఇక్క డెవ్వరూ దుఃఖించ నవసరము లేదు.

బిచ్చ—నేను దొంగనే!

సోమ—మరీ మంచిది! నవనీతచోరుని దొంగిలించు.

బిచ్చ— గురువర్యా! శక్తియుంటే అందుకు తగిన వాడనే!

సోమ—నీనుతుని వెంటబెట్టుకొని రా, నేను గోవర్ధన గిరికి ప్రదక్షిణము చేసి వస్తాను.

పిచ్చి—సరే, వీరి నిద్దరినీ అక్కడ చేర్చుతాను-ఇంకా లస్య మెందుకు? మనకు తిరిగి సమావేశ మెక్కడవుతుందో? (పోవును.)

మూడో రంగము

(వనములో బిల్వమంగళుడు)

బిల్వ—ఈగోపాలుడు నన్ను పాడుచేసినాడు! ఎన్ని విధముల యత్నించినా మరుపు రాకున్నాడు. వీనిమోహమున తగులుకొన్న నాకు శ్రీకృష్ణదర్శనము ప్రాప్తించదు. ఈ సాయంకాలము దాకా వేచి యుంటాను. ఈలోపున చిత్త స్థైర్య మలవడిందా సరే. లేకుంటే ఆత్మహత్య కావించుకొంటాను. అన్నా! నామనఃఫలకమున ఈగోపాలు డేలాగు దాపురించినాడు?వీడే నాచేటునకు మూలకారకుడు. హా!కృష్ణా!నన్నేల మరపిస్తున్నావు!నన్ను భ్రష్టుని చేసెదవేమి? ఈగోపాలుని నామానసమందు అచ్చొత్తి నీవు కనుమొరగితివా? వీడిని వదల్చుకొని నేటికి వారమయింది, కాని వానిరూపము నన్ను వదలకున్నది-అనుక్షణమూ వాడే నామనోవీధిని కాపురముండి నీకు చోటియ్యకున్నాడా ?ఆతడుంటే నేనెట్లు రాగలనని నీవు రాకున్నావా? నేనేమి చెయ్యుదును? ఈభ్రష్టుడు నాకేమి మందుపెట్టి నాడో కాని నేనతని మరువజాలకున్నాను. నా చిత్త మాతనియందే లగ్నమయింది-ఇరువై రోజులు భరించకుంటే ప్రాణములు పోవునని వింటిని-అందుచేత నిరాహారుడనై నిన్నే ధ్యానించుచున్నాను. ప్రాణములు పోకున్నవి. ఈగోపాలుడు నన్ను చావనీయకున్నాడు! నిన్ను ధ్యానిస్తూ

ఇక్కడే కూర్చుంటాను- చచ్చినా సరే-(ధ్యానించి) గోపాలా! గోపాలా! నేను శ్రీకృష్ణుని ధ్యానిస్తూంటే నీవు కనబడుతావేమి?--ఇంకోసారి యత్నించెదను కన్నులారా, చెవులారా, మీరు వీని వ్యామోహము విడువండి. కళ్ళంటే పొడుచుకొన్నాను గాని చెవు లేలాగు మూయగలను? కృష్ణుని రూపము చూడలేకపోయినా, ఆతని మాటలైన వింటాను. కళ్ళులేని లోపమిప్పుడు కనబడుతూంది .. మూఢమానసమా, ఈబండ గోపాలుని మరచి నందగోపాలుని ధ్యానించు. గోపాలా! గోపాలా ! (ధ్యానించును.)

(గోపాలుడు వచ్చును.)

గోపా—నీ వికడా దాగుకొన్నావు? ఏడు రోజుల నుండీ నీకోసము ఊరంతా వెతకుతూన్నాను.

బిల్వ—నన్ను నీవు వెదకడమెందుకు?

గోపా—నీవు దిక్కులేని వాడవు-అనాథలను చూస్తే నామనస్సు కరుగుతుంది.

బిల్వ—దిక్కులేనివాళ్ళ మీద నీకు అనురాగ మెందుకు?

గోపా—అది నా నైజము.

బిల్వ—(స్వ) మూఢమానసమా! ఈ గోపాలుడనాథుడైన నందగోపాలుడే కాబోలు! ((ప) గోపాలా! గోపాలా! దయజూపి నన్ను దరిజేర్చవా?

గోపా—నీదగ్గర రాను-నన్ను పట్టుకొంటావు!

బిల్వ—లేదులేదు-దగ్గర రా!

గోపా—పావము! వారము రోజులనుండి నీటిచుక్కైన తాగలేదు, ఇవిగో పాలు, ఎండలో నున్నావు, నీడకు రా.

బిల్వ—నాకు కనబడదు, నాచెయ్యి పట్టుకో.

గోపా—రా. (చేతి నందిచ్చును)

బిల్వ—(గట్టిగా పట్టుకొని) ఇక నిన్ను విడువను-ఇన్నాళ్ళూ నన్ను మరపించినావు.

గోపా—నాచెయ్యి నొప్పి పెట్టుతూన్నది! వదలు. (పారిపోవును)

బిల్వ—మరపించి పోవుట । మానుమంబే నీకు?
ఏడ్పింతు దయచూడ । కిదియేటి మాత్రి?
తప్పించుకొనిపోవ । గొప్పయని యెంచితో?
నాదుహృదయంబునను । నాదుకొను భక్తి
పోగొట్టయత్నించు । పొగడుదు నిన్ను. నా
చేయివీడినచేమి? । చేతమిదెనిన్ను
గట్టిగాబంధించె । పట్టు నడలగబోదు
కన్ను లేమిని నిన్ను । గందు ననజాల.
మనమున నిల్పి నే । మననంబు చేతును,
ఉండునో నీరూప । మూడునో గాంతు.

గోపా—కో! ఏదీ నన్ను ముట్టుకో-(చుట్టూ తిప్పును)

బిల్వ—మహాత్మా! నిన్ను ముట్టుకొనడాని కెంత పుణ్యముచేసి యుండవలెను. నీవుకృపజూడకున్న నాబోటివాది

కది సాధ్యమవునా? కర్మపరిపక్వము కావలదా?

గోపా—ఇదే నీకు జ్ఞానసేత్ర మిచ్చినాను. నారూపము కన్నార గాంచుము.

బిల్వ—అహా! ధన్యోస్మి! ధన్యోస్మి! చూడదగినది చూచినాను-నాతపస్సు ఫలించినది.

నవీనజలధర శ్యామసుందర । మదనమోహనరూప
నయనఖంజనా హృదయరంజన । రాధావల్లభ గోపా॥
ధీరనర్తనా నూపురగుంజన । మురళీమోహన తాన
కుసుమభూషణా ఆర్తపోషణా । శరణు గోపికాప్రాణ॥
శ్రీపదపంకజ నీదు ధరజము । దయజేసియు దరిజూపరా
నిన్నే నమ్మితి నిన్ను భజించితి । నీలో నన్నిక జేర్పరా॥

గోపా—ఎవరో వస్తూన్నారు. నేను దాగుకొంటాను. వారు నీకోసము వస్తూన్నట్లుంది, నీవిక్కడే ఉండు. వాళ్ళు వెళ్ళిన తర్వాత నేను వస్తాను.

బిల్వ—అమ్మయ్యా! నీవు వెళ్ళకు. నాకింకెవ్వరితోనూ నంబంధము లేదు.

గోపా—ఏమోకాని వాళ్ళేడుస్తూ వస్తూన్నారు. వారిని చూస్తే నాకూ ఏడ్పు వస్తుంది. అందుకే నే నిక్కడుండను.

బిల్వ—అహా! నీకేడుపు తెప్పించునంతటివా ళ్ళెం త ధన్యులో!

గోపా—ఇప్పుడే తెలుస్తుంది గా! ఇక్కడే ఉండు.

నే నీ చెట్టుచాటునే ఉంటాను. అదిగో వస్తూన్నారు! (పోవును)

(వర్తకుడూ భార్యా వత్తురు)

వర్త—ప్రియా, ఆ గోపాలు డెవడు? బృందావనమున కృష్ణుడు లభించునని చెప్పి మాయమైనాడు!

అహ—అదేమో కాని, ఆబాలుడు స"న్నమ్మా" అని పిలుస్తే నాకు కృష్ణు డక్కరలేదు.

(తెరలో)—అమ్మా!

అహ—నాయనా, ఎక్కడ నున్నావు? ఇటురా, ఇటు

(తెరలో)— నే నీ చెట్టుచాటున నున్నాను-మీరు కూ రోండి.

బిల్వ—ఆహా! ఎట్టి దివ్యసుందరవిగ్రహము చూచి నాను! గోపాలా! గోపాలా!

(చింతామణి, పిచ్చిది, బిచ్చగాడూ వత్తురు)

పిచ్చి—నీవు ముందరపో అమ్మా! అల్లుని యెదుటకి నే నేలాగు రావడము! నే నిక్కడ కూర్చుంటాను—అయ్యా నీవూ కూరోచ్చి. ఇది పుచ్చుకో. (బంగారువస్తువు లిచ్చును.)

బిచ్చ—ఇది నా కెందు కమ్మా?

పిచ్చి— అక్కర లేదా? ఇలాగే పరులసొమ్ము ఆశించకు!

బిచ్చ—అలాగే.

(సోమగిరి శిష్యుడూ వత్తురు)

సోమ— సంసారాంబునిధిమగ్నులకు వైరాగ్యభిక్ష

నొసగడమున కీ వేశ్యయూ ఆ లంపటుడున్నూ నిమిత్తమాత్రులు, వీరిద్దరి కృపచేత మనకు నేడు శ్రీ కృష్ణుని దర్శన యోగము కలుగు తుంది.

శిష్యు—గురుదేవా ? నే నజ్ఞానుడను - మీ రిప్పుడు చెప్పిన వేశ్యకూ, ఆ లంపటునికీ కోటి ప్రణామములు. శ్రీ కృష్ణుని దర్శనమునకు ఫలమేది ?

సోమ—ఏత్తాన ! శ్రీ కృష్ణదర్శనమునకు శ్రీ కృష్ణ దర్శనమే ఫలము. దానికన్న నెక్కువఫల మేమున్నది ?

చింతా—అమ్మాయ్య !

కష్టములు గట్టెక్కె । నిష్టములు ఫలియించె
సన్యాసివర నీదు । సందర్శనమున.

చల్లనాయెను కళ్లు । శాంతించె మానసము
నాదెసజూచి వినుట । నాదు విన్నపము.

చరణదాసిని నీదు । దరి జేర్చగాగాదె ?
సదయ హృదయుడవీవు । స్వర్ధ నీకేల ?

నీకు తగునా యింత ।నిష్ఠురము నాదెస?
ఓ దయాంబుధి చేర్చు । నీదు నాశ్రయము ?

చందమామ వెంట । చనుదిక బోవనో,
మేఘమూల వెంట-మించు బోవు.

కృపజూప వేని నే । నివుడె త్యజింతును
ప్రాణములు నీమెడ । పాతకము జుట్టు.

స్త్రీ హత్య సంక్రమించిన నూర్ధ్వగతులున్నె?
దక్కవు నీకు నట్ట దయజూడకున్న.
నీవు తుమించిన నేవత్తు త్రిదివంబు,
ఇద్దర మట నుంద మీఋణము లట్లు.
పరితాప భరమున పాపము ల్కడచనె,
కృపచేసి బ్రతుకుమా-కృష్ణు కల్గొరన్॥

బిల్వ—అహా! శ్రీకృష్ణనామ మెవరుచ్చరించినారు! (చింతామణిని పోల్చి) ఓహో! ఏమిది! నాగురువు! ప్రేమ శిక్షోదాతా! విశ్వమోహినీ! నన్ను కరుణింపుము. (నమస్కరించును.)

చింతా—ప్రభూ! ఇంకా వంచనయేనా?- ప్రేమ మయా! యోగివర్యా! ప్రేమ స్వరూపుడగు భగవంతుడు నీవద్ద నున్నాడు. నిన్నేమడిగిన నది యిచ్చెదవని నాగురువు నా కుపదేశించెను. నీకృష్ణుని నాకిమ్ము- ఇవ్వడమున కిష్టము లేకుంటే నీపద్దనే నిల్పుకొని నాకొక్కసారి చూపించుము. పాపాత్మురాల—పతితపావను సందర్శనము నాకు కల్గించుము.

బిల్వ—కృష్ణునియందే నీచిత్తము జొత్తిల్లిన కాని నీకు దర్శనము కాదు. అది సాధకమున చేకూరును కాని ఒకరిస్తే లభించేది కాదు.

చింతా—నా హృదయము ప్రేమ శూన్య పాషాణము. యోగివరేణ్యా! శ్రీకృష్ణుడు నాకు చిక్కు పిలాగు?

బిల్వ—భక్తిచే సకలమూ సిద్ధించ గలదు.

—:పాట:—

తరింపన్-గోర్కె కలదేనిన్-తలపుమీ-కృష్ణనామాళిన్।
నిరంతర-మాతనిన్-కరుణానిరతునిన్-నిల్పుమా మదిని॥త॥
మదింపకు భాగ్యమున్ ధనమున్ ఘనంబౌ-మానముం జూచి
ఎదంగని న్యాయనిర్ణేత పరాత్పరు-డేలు నిన్నంచున్॥త॥
శకీరదుర్గనుం దకటా చరింతురు-శత్రులారుగురు
పరాకును మాని భవవార్ధిన్ గడుపుమూ-భక్తియను నౌకన్॥

చింతా—యోగివరా! నీవు కృష్ణుని జూపుదువని నా గురు వుపదేశించెను, ఓడీ చూపు మాకృష్ణుని-లేకున్న ఆప్త వాక్య మబద్ధమవును!

(తెఱలో) నన్ను మరచినారా?

చింతా—చూచినానా నిన్ను? ఆగోపాలుడే నన్ను ప్రేమించెను. నేను ప్రేమశూన్యను. గోపాలా - ఆడదానను అజ్ఞానాలను, నాపై కోపమా? నీకు నాపైని పంతమా? దయచేసి దర్శనమియ్యవా?

(తెఱలో) ఇక్కడికి రా, చూచెదను.

(తెర ఎత్తితే రాధా కృష్ణులు ప్రత్యక్ష మవుదురు)

అందరు—జే రాధావల్లభా! జే జే రాధాకృష్ణా జే! జే! జే!

వర్త—ఆహా! కలియుగమున వైకుంఠము!

అహా—ఏది నాయనా ఒక్కసారి "అమ్మా" అనుము.

గోపా—అమ్మా! అమ్మా!

చింతా—హృదయమందలి దప్పి తీరునట్లు కృష్ణదర్శన సుధా రసము గ్రోలుడు. భక్తులారా!—భాగవతోత్తములారా! జన్మ సార్థక మవును.

శిష్యు—గురువర్యా! శ్రీ కృష్ణ దర్శనమునకు ఫలము శ్రీ కృష్ణదర్శనమేకదా!

సోమ—వత్సా, నిరతిశయానంద వైభవము నొసంగ జాలున దింకోటి లేదు-దాని ననుభవించుటే ఉత్కృష్ట ఫలము.

బిచ్చ—నవనీతచోరా, నిన్ను దొంగిలించగల్గితే నా చౌర్యవిద్య సార్థక మవుతుంది.

పిచ్చి—నా కేడ్పు వస్తూన్నది. నానాథుడు లేడు, నే నొక్కర్తె నైనాను. అతని వెతకి తెచ్చి శ్రీ కృష్ణుల చూపుతాను.

సోమ—అమ్మా! మనకర్మ ఇంకా పరిపక్వము కాలేదు. కొంతవరకూ పారబ్ధ మనుభవించవలెను. పోదాము పద.

బిల్వ—శ్రీ గురుచరణాల విందములకు నమస్కారము! భక్త బృందమునకు ప్రణామము! మీ అందరి కృపచేత గోపి వల్లభుని దర్శనము పొందించినది, తరించినాను.

సహ నావవతు, సహ నౌభునక్తు, సహవీర్యం కరవావహై,
తేజస్వినా వధీత మస్తు-మా విద్విషావహై-
ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః.

సమాప్తము.

——